

'నార్త్' వైసీపీ అభ్యర్థి కేకే రాజుపై కేసు నమోదు



సీతంపేట, ఏప్రిల్ 20: నామినేషన్ దాఖలు సమయంలో నిబంధనలను అతిక్రమించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కేకే రాజుపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి అఖిల శనివారం ద్వారకానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం నామినేషన్ దాఖలు సమయంలో సీతమ్మధార తహసీల్దారు కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఊరేగింపు నిలిపివేయాలని ఆయన్ను పోలీసులు హెచ్చ రించారని, అయితే వాటిని బేఖాతరు చేస్తూ వందల మంది కార్యాలయ ఆవర ణలోకి వచ్చారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.

విశాఖపై కపట ప్రేమ

పంచ గ్రామాలపై నయ వంచన!



ఐదేళ్లలో జగన్ నగరానికి చేసిందేమీ లేదు

మోసం గురూ!

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నంపై ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కపట ప్రేమ కనబరుస్తున్నారు. 'అది చేస్తా...ఇది చేస్తా' అని చెప్పడమే తప్ప ఈ ఐదేళ్లలో చేసిందేమీ లేదు. ముఖ్యంగా ఐటీ హబ్‌గా పేరొందిన విశాఖలో రూ.250 కోట్లతో నిర్మించిన మిలీనియం టవర్లను నాలుగేళ్లుగా ఖాళీగా ఉంచి...ఇక్కడి యువతకు ఉపాధి లేకుండా చేశారు. విశాఖలో పరిపాలనా రాజధాని పెడతామంటూ...ఆ భవనాలను ఖాళీగా ఉంచేశారు. ఐటీ కంపెనీలకు రాయితీలు మంజూరు చేయకపోవడంతో కొత్త కంపెనీలు ఏవీ విశాఖపట్నం రాలేదు. ఇన్ఫోసిస్ కంపెనీ తన అవసరాల కోసం ఇక్కడ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తే అది తమ ఖాతాలో వేసుకొని డప్పాలు కొడుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఐటీ కంపెనీ కొత్తది రాలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసిన అదానీ డేటా సెంటర్‌కే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ శంకుస్థాపన చేశారు. ఇది జరిగి ఏడాదైనా ఇప్పటివరకు అక్కడ పునాదిరాయి తప్ప ఇంకేమీ లేదు.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలలకు విశాఖపట్నంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుమారు రూ.1,300 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అవన్నీ ఏడాదిలో పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. వాటిలో సగం ప్రాజెక్టుల పనులు పది శాతం పనులు కూడా చేపట్టలేదు. వాటిపై ఆయన ఏనాడూ సమీక్షించిన పాపాన పోలేదు. పరిస్థితి ఇలా ఉంటే...ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఇక్కడి అభివృద్ధి పనుల సమీక్ష కోసం క్యాంపు కార్యాలయం అంటూ రుషికొండకు బోడిగుండు కొట్టి రెండేళ్ల వ్యవధిలో రూ.450 కోట్లతో అత్యాధునిక వసతులతో తన కోసం అందమైన భవనం నిర్మించుకున్నారు. నాలుగున్నరేళ్ల ... మిగతా 8వ పేజీలో

- అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకు అనేక శంకుస్థాపనలు
- ఇప్పటికీ పూర్తికాని ప్రాజెక్టులు
- కొన్ని పనులే మొదలుకాలేదు
- ఐటీ రంగంపైనా చిన్నచూపు
- రాజధాని పేరుచెప్పి నాలుగేళ్లుగా మిలీనియం టవర్లు ఖాళీ
- మరోవైపు రాయితీలు అందక మూతపడిన కంపెనీలు
- యువతకు ఉపాధి కరవు



అసంపూర్తిగా మల్టీలెవెల్ కార్ పార్కింగ్

నగరంలో నేడు సీఎం రోడ్‌షో
- 8వ పేజీలో

సమస్యకు పరిష్కారం చూపించని జగన్ సర్కారు

టీడీపీ హయాంలో క్రమబద్ధీకరణకు జీవో


- మెరుగైన జీవో తెస్తామన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి
- న్యాయస్థానానికి చేరిన సమస్య
- చిక్కులు తొలగిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్
- ఐదేళ్లు గడిచినా అతీగతీ లేని వైనం
- ఎన్నికల నేపథ్యంలో మరోమారు ఓట్లు దండుకునేందుకు హామీలిస్తున్న వైసీపీ నేతలు

పెందుర్తి/సింహాచలం, ఏప్రిల్ 20:

ఏళ్లుగా నెలకొన్న పంచగ్రామాల వివాదాన్ని ఇట్టే పరిష్కరిస్తానని పాదయాత్ర సమయంలోనూ...అధికారంలోకి వచ్చిన తరువాతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి వంచించారని ఆయా గ్రామాల వాసులు ఆరోపిస్తున్నారు. ఏళ్లుగా నివసిస్తున్నా స్థలాలకు హక్కులు దక్కలేదని, కనీసం ఇళ్ల మరమ్మతులకు కూడా అవకాశం లేని పరిస్థితిలో కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచగ్రామాల భూ సమస్యపై జగన్ ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి. సింహాచలం దేవస్థానం, పంచగ్రామాల మధ్య నలుగుతున్న భూ వివాదానికి మళ్లీ ఎన్నికలు సమీపించినా మోక్షం లభించలేదు. వివాదంలోని భూముల క్రయ విక్రయాలు సాగక, నివాసాలకు ... మిగతా 8వ పేజీలో

పంచ గ్రామాలు వ్యూ



పంచగ్రామాలు	:	వేపగుంట, చీమలాపల్లి, అడివివరం, పురుషోత్తపురం, ఆర్ఆర్‌వీపురం
పరిధి	:	పెందుర్తి, భీమునిపట్నం, పశ్చిమ, తూర్పు, ఉత్తర నియోజవర్గాలు
వివాదంలో ఉన్న భూమి	:	11,282 ఎకరాలు.
మొత్తం నివాసాలు	:	12,156
నివసిస్తున్న జనాభా సంఖ్య	:	1.75 లక్షలు

- సింహాచలం భూ సమస్యను పీఠాధిపతుల సహకారంతో పరిష్కరిస్తామని ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలోనూ, అధికారంలోకి వచ్చిన తరువాత సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ సభలోనూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.
- ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే పంచగ్రామాల భూ సమస్యను రోజుల వ్యవధిలో పరిష్కరిస్తానని 2019 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఊదరగొట్టారు.

మరో 16 నామినేషన్లు

- పార్లమెంటు స్థానానికి ఇద్దరు, అసెంబ్లీ స్థానాలకు 14 మంది

విశాఖపట్నం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి):

విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి మూడో రోజైన శనివారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. సమాజ్‌వాదీ పార్టీ తరపున జాలాది విజయకుమారి, ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి తోటవెంకట సాయి ముకుంద్ నామినేషన్ పత్రాలను పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు అందజేశారు. అలాగే ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేసిన పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి పొలమరశెట్టి సత్యవతి, నవ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం, స్వతంత్ర అభ్యర్థి వడ్డి హరిగణేష్ రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తొలుత పార్లమెంటు నియోజకవర్గ ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి పత్రాలను స్వీకరించి అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇప్పటివరకూ విశాఖ పార్లమెంటు స్థానానికి 11 నామినేషన్లు దాఖలయ్యాయి.

అసెంబ్లీ స్థానాలకు...

జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో శనివారం 14 నామినేషన్లు దాఖలయ్యాయి. తూర్పు నియోజకవర్గానికి ప్రజా ప్రస్థానం పార్టీ అభ్యర్థిగా తోట వెంకటసాయిముకుంద్, దక్షిణ నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా వాసుపల్లి గణేష్‌కుమార్ మూడు సెట్లు, భారతీయ రాష్ట్రీయ దళ్ పార్టీ అభ్యర్థిగా గుంటు దుర్గా ప్రసాద్, భారతీయ రాష్ట్రీయ దళ్ పార్టీ అభ్యర్థిగా గుంటు దుర్గాప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి జె.బిపిన్‌కుమార్ ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఉత్తర నియోజకవర్గానికి నవ భారత నిర్మాణ సేవా పార్టీ అభ్యర్థిగా చింతాడ సూర్యం, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా గుంపుల శరత్‌బాబు రెండేసి సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున గొంప గోవిందరాజు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గానికి బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా అతుకంశెట్టి రామచంద్రరావు రెండు సెట్లు, సీపీఐ అభ్యర్థినిగా అత్తిలి విమల మూడు సెట్లు, జనవాహిని పార్టీ తరపున చోడవరపు శంకర్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను ... మిగతా 8వ పేజీలో

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,
9985411639
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.
9985411029

వైసీపీ సేవలో ఆర్టీసీ

మండుటెండలో బస్సుల కోసం ప్రయాణికుల పడిగాపులు

- సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' సభకు 500 బస్సులు తరలింపు
- ప్రయాణికులకు తప్పని అగచాట్లు
- మరో గత్యంతరం లేక ఆటోలను ఆశ్రయించిన వైనం
- అధికారుల తీరుపై జనం ఆగ్రహం

విశాఖపట్నం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి):

ఆర్టీసీ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవలో తరిస్తున్నారు. ప్రయాణికులు ఏమైపోతారనే విచక్షణ లేకుండా అధికార పార్టీ నేతలు అడిగిందే తడవుగా వందలాది బస్సులను జనాలను తరలించేందుకు ఇచ్చేస్తున్నారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో జరిగిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' సభకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి 350 బస్సులను పంపించారు. శనివారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం చింతలపాలెంలో జరిగిన 'సిద్ధం' సభ కోసం ఏకంగా 500 బస్సులను ఇచ్చారు. దాదాపు సగం బస్సులు లేకపోవడంతో ప్రయాణాలు చేయాల్సినవారంతా మండుటెండలో రోడ్లపైనా, బస్టాపుల్లోనూ గంటలకొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

విశాఖ ఆర్టీసీ రీజియన్ పరిధిలో విశాఖపట్నం, మధురవాడ, వాల్తేరు, మద్దిలపాలెం, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ, అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరులో పది డిపోలు ఉన్నాయి. పది డిపోల నుంచి 256 రూట్లలో 1,063 సర్వీసులు నడుస్తున్నాయి. వీటి ద్వారా ప్రతిరోజూ 3.5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. వీరంతా విద్యార్థులు, కూలీలు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇంకా సామాన్య, మధ్యతరగతి వర్గాలకు చెందినవారే. ఆటోలు, క్యాబ్‌లు ఉన్నప్పటికీ వాటిలో చార్జీలు అధికంగా వసూలు చేస్తారు కాబట్టి, కొంచెం ఆలస్యమైనాసరే ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణానికి మొగ్గు చూపుతుంటారు.

అయితే శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గ పరిధి కశింకోట మండలం చింతలపాలెంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్న 'మేమంతా సిద్ధం' సభకు జనాలను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏకంగా 500 బస్సులను ఉదయమే పంపించేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నిత్యం తిరిగే బస్సుల్లో సగం సర్వీసులు ఒకేసారి నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివిధ పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ కాంప్లెక్స్, బస్టాప్‌లకు చేరుకున్నవారంతా బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు తీవ్రమైన ఎండ... మరోవైపు ఉక్కబోత మధ్య ... మిగతా 8వ పేజీలో



ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సుల కోసం వేచివున్న మహిళలు



మద్దిలపాలెం బస్టాప్ వద్ద ప్రయాణికుల ఎదురు చూపులు

ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం



తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కటౌట్ ఎదుట కేక్ కట్ చేస్తున్న ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ, నాయకులు సీతంరాజు సుధాకర్, విజయకుమార్, తదితరులు

బొగ్గు సంక్షోభం నుంచి బయటపడతాం

- దశల వారీగా ఉత్పత్తి పెంపు... స్టీల్‌ప్లాంటు యాజమాన్యం ప్రకటన



ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 20: స్టీల్‌ప్లాంటులో సురక్షితమైన, స్థిరమైన కార్యకలాపాలు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్టు యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. అదానీ గంగవరం పోర్టులో ఉండిపోయిన రెండు నౌకలను విశాఖ పోర్టుకు తరలించడం జరిగిందని, అందులో ఒక నౌక పోర్టులో బెర్త్ చేయబడిందని పేర్కొంది. అన్ని నిబంధనలు పూర్తిచేసి అక్కడ నుంచి రైల్వే సహకారంతో బొగ్గును ప్లాంటుకు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపింది. బొగ్గు సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది. బొగ్గు లభ్యత కారణంగా ఉత్పత్తిని దశల వారీగా మళ్లీ పెంచేందుకు యోచిస్తున్నామని, అలాగే అదానీ గంగవరం పోర్టులో ఉన్న 82 వేల టన్నుల లైమ్ స్టోన్‌ను, 2.2 లక్షల టన్నుల కోకింగ్ కోల్‌ను తరలించేందుకు కంపెనీ యాజమాన్యంతో నిరంతరం సంప్రతింపులు జరుపుతున్నట్టు యాజమాన్యం తెలియజేసింది.

జన కేతనం

- అక్కడ... నిర్బంధ ఓటింగ్
- 'పేట'లో ఒకసారి ఓడితే..అంతే!
- భీమిలి... విభిన్న శైలి!

10లో

చదరంగంలో ఉచిత శిక్షణ

మురళీనగర్, ఏప్రిల్ 20: మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌లో బాలలకు చదరంగం ఆటలో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచి మే నెల 4వ తేదీ వరకు 12 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. చెస్ మాస్టర్ ఉమాపతి రోజూ సాయంతం 5 గంటల నుంచి చెస్‌లో మెలకువలు నేర్పించనున్నారు. బాలలకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులతో పాటు పాల్గొన్నవారందరికీ ప్రశంసా పత్రాలు అందిస్తామని అన్నారు. వివరాలకు ఫోన్ 94901 84360, 94404 01874 సంప్రదించాలని కోరారు.

'వాసుపల్లి' నామినేషన్


మహారాణిపేట, ఏప్రిల్ 20: ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ నా మినేషన్ దాఖలు చేశారు. వైసీపీ అభ్యర్థిగా శనివారం మహారాణిపేట మండల రెవెన్యూ కార్యాలయంలో మూడుసెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయం, వన్‌టౌన్‌లోని శ్రీకనక మహాలక్ష్మి ఆలయాల్లోపూజలు నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా చౌల్ట్రీలోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్వోకు సమర్పించారు. వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా... 31వ వార్డు కార్పొరేటర్

ఈ సందర్భంగా వాసుపల్లితోపాటు మరో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఒకరు 31 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ జే బిపిన్ కుమార్ జైన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు. మరొకరు భారతీయ రాష్ట్రదళ్ పార్టీ అభ్యర్థిగా గుంటు దుర్గాప్రసాద్ నామినేషన్ వేశారు.

బాధిత నేతకు ఆర్థిక సాయం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: జీవీఎంసీ పరిధి 31 వ వార్డు వైసీపీ వార్డు సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ 31వ వార్డు నాయకులు బత్తిన నాగరాజు రూ. 10 వేల సాయం అందించారు. శ్రీనివాసరావు ఇటీవల పక్షవాతానికి గురయ్యారు. అలాగే, ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నట్టు తెలి యడంతో నాగరాజు శనివారం పాతజైల్‌రోడ్డులోని పల్లా శ్రీనివాసరావుకు ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొన్ని మందులతోపాటు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





వంశీకృష్ణకు జ్ఞానాపురంలో హారతితో స్వాగతిస్తున్న మహిళ



సెంట్రల్ పార్కులో యువతతో కలిసి క్రికెట్ ఆడుతున్న వంశీకృష్ణ

'దక్షిణం'లో గెలుపు కూటమిదే..

- జనసేన అభ్యర్థి వంశీకృష్ణ
- వార్డుల్లో విస్తృత ప్రచారం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: దక్షిణ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులకు ప్రజాదరణ బాగుందని, ఈస్థితిలో గెలుపు తమదేనని జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ పరిధి 31వ వార్డులోని సిటీ సెంట్రల్ పార్కులో కూటమి జనసేన అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ శనివారం ప్రచారం నిర్వహించారు. ఉదయం వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ గాజుగ్లాసు, సైకిల్ గుర్తులకు ఓటేయాలని అభ్యర్థించారు.పార్కులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో క్రికెట్ ఆడుతున్నవారి వద్దకువెళ్లి యువతతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. వ్యాయామం చేస్తున్న వారిని పలకరించి ఆరోగ్యంపై మాట్లాడారు. యువత దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే మీరేనంటూ...సెల్ఫీలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిక

దక్షిణ నియోజకవర్గ నేత , మహేష్‌బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ మద్ది రాజశేఖరరెడ్డి జనసేన పార్టీలోకి చేరారు. 31వ వార్డులోని కృష్ణాగార్డెన్స్‌లోని కార్యాలయంలో శనివారం వంశీకృష్ణ కండువా వేసి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, నాయకులు శివప్రసాద్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు అర్జున్, రూప, బద్రీ పాల్గొన్నారు.

జ్ఞానాపురం: వంశీకృష్ణ జ్ఞానాపురం పరిసరాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా తనను, లోక్‌సభ అభ్యర్థి శ్రీభరత్‌కు గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ వీధికి తమను ప్ర జలు ఎంతో ఆదరిస్తున్నారని చెప్పారు.టీ డీపీ అధ్యక్షుడు అయితా మధుబాబు, జనసేన అధ్య క్షుడు ఆంథోని శేఖర్, బీజేపీ అధ్యక్షుడు వంకా సంజీవరావు, నాయకులు అయితా రవిబాబు, గవర రమణ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వ వైభవం

- ఉత్తర నియోజవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

కంచరపాలెం, ఏప్రిల్ 20: గాడి తప్పి చిన్నాభిన్నమైన రాష్ట్రానికి పూర్వవైభవం పాలనా అనుభవం ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఉత్తర నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు అ న్నారు. జీవీఎంసీ 47 వ వార్డులో భారీ సంఖ్యలో హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. ఏ వర్గం ప్రజలను చూసినా అసంతృప్తితోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ సుభిక్షంగా మారాలన్నా.. పారదర్శక పాలనందించాలన్న కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా ఈఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముందుగా కప్పరాడ జంక్షన్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నాయకుల సమక్షంలో చంద్రబాబు జన్మదినోత్సవం పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. వచ్చే జన్మదినాన్ని చంద్రబాబు సీఎం హోదాలో ప్రజల సమక్షంలో జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కప్పరాడ, జగ్జీవన్ నగర్, స్లీపర్‌కాలనీ, రాంజీ ఎస్టేట్ తదితర ప్రాంతాల మీదుగా ఆయన ప్రచారం చేశారు. ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి భరత్ సోదరుడు భరద్వాజ్, టీడీపీ సీనియర్ నాయకుడు సనపల వరప్రసాద్, యాగాది ఆదిలక్ష్మి, మోర్తా రాజారావు, ఈతలపాక సుజాత, శ్రీను, జి. అరుణ్‌బాబు, ఫణి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు

రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీఏకు మద్దతు

- లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ

సీతంపేట, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసమస్యలు పరిష్కారానికి ఎన్డీయే కూటమి గెలవాల్సిన అవస రం ఉందని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనా లోపాలు రాజకీయ విద్వేషాలు, కుంటుపడిన అభివృద్ధి, అసంపూర్తిగా మిగిలిన సాగు, తాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై లోతుగా విశ్లేషించి లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్ కూటమికి సంపూర్ణ మద్దతు పలికారన్నారు. ముఖ్యమంత్రి జగన్ అలవికాని సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాని సంక్షోభంలో నెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో యువతకి ఉపాధి అవకాశాలు లేవని, స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులనూ రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు.ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు ఎంఎస్ఎన్ మూర్తి, పక్కీ శంకర్, మహిళా నేత బి.రాజ శ్రీజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జి

నగరంలో నేడు సీఎం రోడ్‌షో

విశాఖపట్నం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం నగరంలో రోడ్‌షో నిర్వహించనున్నారు. శనివారం అనకాపల్లి జిల్లాలో బస్సు యాత్ర చేపట్టిన ఆయన సబ్బవరం మండలం చిన్నయ్యపాలెంలో రాత్రి బస చేశారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అక్కడినుంచి బస్సులో బయలుదేరి పినగాడి జంక్షన్, లక్ష్మీపురం, వేపగుంట జంక్షన్ మీదుగా గోపాలపట్నం చేరుకుంటారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఎన్ఏడీజంక్షన్, అక్కయ్యపాలెం, హనుమంతవాక జంక్షన్ మీదుగా పీఎం పాలెంలోని ఎంవీవీ సిటీ వద్దకు చేరుకుని రాత్రి బస చేస్తారు.

'కార్మికుల భద్రతలో నిర్లక్ష్యం తగదు'

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భ ద్రతకు వీలుగా విధిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఎన్.కనకారావు కోరారు. శనివారం డాబాగార్డెన్స్ ఓ సమావేశ మందిరంలో సీఎఫ్‌టీయూఐ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం, వారి భద్రత,ఆరోగ్య సమస్యల నివారణ చర్యలపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్మికుల రక్షణకు యాజమాన్యాలు ప్రభుత్వాలు ఐఎల్‌వో చట్టాల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నిర్మాణ్ మజ్దూర్ పంచాయతీ అడిషనల్ సెక్రటరీ గీతా రామకృష్ణన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ నోడల్ ఆఫీసర్ డా.మానివేళన్, ఏయూ ప్రొఫెసర్ వెంకటరమణ ఉన్నారు.

సీఎం రమేశ్ గెలుపుతో అనకాపల్లి అభివృద్ధి

- కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి

అనకాపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభు త్వంలో అనేక మంది పెద్దల తో మంచి సంబంధాలున్న సీఎం రమేశ్ లాంటి సమర్థత గల నాయకుల గెలుపుతో అనకాపల్లితో పాటు రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని మాజీ కేంద్ర మంత్రి, మెగాస్టార్ చిరంజీవి అన్నారు. హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసంలో ఆయనను సీఎం రమేశ్, పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి మా ట్లాడుతూ రాజకీయాల గురించి చాలా సంవత్సరాల తరువాత మాట్లాడుతున్నానని, ఇద్దరు మిత్రుల కలయికతో మాట్లాడాల్సి వస్తున్నదన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్, చంద్రబాబు, కేంద్రంలో మోదీతో కలిసి ఒక కూటమిగా ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ఏర్పడడం మంచి పరిణా మ మన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంచకర్ల రమేశ్‌బాబు పోటీ చేయడం ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదప డుతుం దని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే ఇటువంటి నాయకులను గెలిపించాల్సిన అవసరం ఉందని చిరం జీవి తెలిపారు.



చిరంజీవికి పుష్పగుచ్ఛమిస్తున్న సీఎం రమేశ్, పక్కన పంచకర్ల

సీఎం రమేశ్ నామినేషన్ కార్యక్రమానికి రాజ్‌నాథ్‌సింగ్

బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్ర మానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరుకానున్నారు. సీఎం రమేశ్ అనకాపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించి ఆ రోజు ఉదయం 11.30 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టికి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

వాసుపల్లి గణేష్‌కుమార్‌పై నాలుగు కేసులు

- ఒక కేసులో ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా
- వాసుపల్లి పేరిట ఆస్తులు రూ.18.85 కోట్లు
- భార్య పేరిట రూ.19.05 కోట్లు

మహారాణిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విశాఖ దక్షిణ అసెంబ్లీ స్థానానికి సిటింగ్ వైసీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్తులు, అప్పుల వివరాలు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇంకా వాసుపల్లిపై ఉన్న కేసులు వివరాలు వెల్లడించారు. మద్రిపాలెం తన ఇంటి పక్కన ఉన్న వ్యక్తితో ఏర్పడిన స్థల వివాదంపై వాసుపల్లికి జిల్లా కో ర్టు నాలుగు నెలల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. దీనిపై వాసుపల్లి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై మరో రెండు కేసులు, ప్రజాందోళనకు సం బంధించి మరో కేసు నమోదైంది. కాగా, వాసుపల్లి గణేష్‌కుమార్‌కు రూ. 18..85 కోట్లు, అతని భార్య ఉషారాణి పేరిట రూ.19.05 కోట్ల చర, స్థిరాస్తులు న్నాయి. వాసుపల్లి వద్ద రూ.5.25 ల క్షలు, భార్య ఉషారాణి వద్ద రూ.1.75 లక్షలు, కుమారుల వద్ద రూ.75 వేల నగదు ఉంది.వాసుపల్లివివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం రూ.11.56 కోట్లు, అతని సతీమణి ఉషారాణి రూ. 11.88 కోట్లు రుణం తీసుకున్నారు.

ఆరు వంట గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 20: వంట గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్న టిఫిన్ దుకాణాలు, హోటల్స్‌పై సివిల్ సప్లై విభాగం సర్కిల్-2 ఏఎస్‌ఓ, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, రమేష్, భారతి, మురళీ దాడులు చేశారు. రైల్వే న్యూకాలనీ, దొండపర్తి పరిధిలో ఆయా దుకాణాలనుంచి ఆరు సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే క్రికెట్ టోర్నీ ఫైనల్స్‌లో ఎలక్ట్రికల్ శాఖ

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 20: వాల్తేరు రైల్వే అంతర్ డివిజన్ క్రికెట్ చాంపియన్‌షిప్ టోర్నీలో ఎలక్ట్రికల్ (ఓపీ) ఫైనల్స్‌కు చేరింది. రైల్వే క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి సెమీస్‌లో ఎలక్ట్రికల్ (ఓపీ) 31 పరుగుల తేడాతో డీజిల్ లోకోషెడ్(డీఎల్ఎస్)పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు రైల్వే పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గల్లా భాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరై క్రికెటర్లను అభినందించారు. రైల్వే స్పోర్ట్సు ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, క్రికెట్ కార్యదర్శి నరేంద్ర, దీపక్ పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం



దుర్గాలమ్మ గుడివద్ద వేడుకల్లో టీడీపీ నాయకులు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 20: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినోత్సవం శనివారం 26వ వార్డు చిన్నూరలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముక్కా శ్రావణి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్, కార్యదర్శి పెద్ద లక్ష్మణ్, సీతమ్మధార మండల బీజేపీ అధ్యక్షుడు నాగడమూడి నానాజీ, తదితరులు పాల్గొన్నారు. 46వ వార్డు పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పుక్కళ్ల పైడికొండ కేక్ కట్ చేశారు. నాయకులు యెర్రిపిల్లి అప్పారావు, మైలపల్లి శ్రీను, లక్ష్మీ లావణ్య, శ్యామ్, జోష్, సునీల్, దేముడు తదితరులు పాల్గొన్నారు.



46వ వార్డులో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాన్ని మంచిరోజులు

పూర్ణామార్కెట్: చంద్రబాబు తోనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పేర్కొన్నారు. శనివారం దుర్గాలమ్మ గుడి వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కేక్ కట్ చేశారు.అనంతరం పూర్ణామార్కెట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు బుచ్చారామిరెడ్డి, చిన్ని రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపై కపట ప్రేమ

... 7వ పేజీ తరువాయి

క్రితం (డిసెంబరు, 2019) ప్రజల అవసరాల కోసం చేపట్టిన పనులు పూర్తి చేయించడంలో శ్రద్ధ చూపని ఆయన..కోర్టులో అడ్డంకులున్నా సరే ఖాతరు చేయకుండా తన కోసం రుషికొండపై క్యాంపు కార్యాలయాన్ని మాత్రం పూర్తిచేయించుకున్నారు. ఇవన్నీ చూసి విశాఖ ప్రజలకు ఆయనపై విశ్వాసం పోయింది. ఏమి చేశారని మళ్లీ 'మేమంతా సిద్ధం' అంటూ వస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

సీఎం పట్టించుకోని ప్రాజెక్టులు ఇవే..

- కాపులుప్పాడలోని 15 ఎకరాల్లో నేచురల్ హిస్టరీ పార్క్, మ్యూజి యం అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన చేశారు. దీని అంచనా వ్యయం రూ.88 కోట్లు. కేంద్రం రూ.38 కోట్లు ఇవ్వగా, వీఎంఆర్‌డీఏ ద్వారా రూ.50 కోట్లు పెట్టాల్సి ఉంది. దీనికి ఇప్పటివరకూ ఢిల్లీకి డీపీఆర్ పంపలేదు. దీనిపై ఏనాడూ సీఎం సమీక్షించలేదు.
- ఉమ్మడి విశాఖ జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఏరియా అచ్యుతాపురం. అక్కడ ఏపీ సెజ్‌తో పాటు బ్రాండిక్స్, ఏసియన్ పెయింట్స్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో పనిచేసే వేలాది మంది కార్మికులు ఎలమంచిలి, గాజువాక, అనకాపల్లి, పరవాడ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అక్కడ ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది లేకుండా గాజువాక దగ్గర రఘురామ్ లేఅవుట్ నుంచి ఏపీ సెజ్ వరకు 4.38 కి.మీ. పొడవైన రహదారిని 100 అడుగుల వెడల్పుతో నిర్మించడానికి, అచ్యుతాపురం జంక్షన్‌ను అందంగా, విశాలంగా తీర్చిదిద్దే ప్రాజెక్టుకు రూ.27.13 కోట్లతో శంకుస్థాపన చేశారు. పాత రహదారి పూర్తిగా పాడైపోయినా సరే కొత్త రహదారి నిర్మాణానికి ఇంకా పనులు ప్రారంభించలేదు.
- సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ ఉద్యోగ భవన్ ముందున్న ఖాళీ స్థలంలో రూ.80 కోట్లతో మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. అందులో 510 కార్లు, 792 బైకులు పార్కు చేసుకునేలా ప్లాన్ చేశారు. ఆ పైన మరో ఐదు ఫ్లోర్లు వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తామని చెప్పారు. ఈ పనులు ఇంకా నత్తనడకన సాగుతున్నాయి. వీఎంఆర్‌డీఏ కార్యాలయం ముందున్న ప్రాజెక్టే ఇలా సాగుతున్నదంటే..మిగిలినవి ఎలా ఉంటాయో చెప్పాల్సిన అవసరం లేదు.
- ఆర్‌కే బీచ్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో సీ హ్యారియర్ ప్రాజెక్టుతో పాటు మరో రూ.30 కోట్లతో ఆర్టిఫిషియల్ నేవీ మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కింద మీద పడి సీ హ్యారియర్ మ్యూజియం పూర్తి చేశారే తప్ప నేవీ మ్యూజియం పూర్తిగా పక్కన పెట్టేశారు.
- రాష్ట్రంలో ప్లానిటోరియం ఎక్కడా లేదు. అందుకని కైలాసగిరిపై ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఒక అందమైన అద్భుత ప్లానిటోరియం నిర్మాణానికి సీఎం 2019లోనే శంకుస్థాపన చేశారు. దీనికి రూ.34 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు ఊసే లేదు.

పంచగ్రామాలపై నయ వంచన

... 7వ పేజీ తరువాయి

మరమ్మతులు చేయించుకోలేక నివాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా ఈ సమస్యను పరిష్కరించలేకపోవడం టీడీపీ వైఫల్యమంటూ విస్తృత ప్రచారం చేసిన అన్నంరెడ్డి అదీప్‌రాజ్ 2017లో వైసీపీ కన్వీనర్ హోదాలో వేపగుంట కూడలిలో నిరాహార దీక్ష కూడా చేశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇట్టే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇదంతా నిజమని నమ్మి ఓటు వేసి మోసపోయామని పంచగ్రామాల వాసులు నిట్టూరుస్తున్నారు.

అసలు వివాదమిదీ...

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 1950-60 మధ్య కాలంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో సర్వే సెటిల్‌మెంట్లు జరిగాయి. కానీ వివాదాస్పద పంచగ్రామాల పరిధిలో జరగకపోవడమే సమస్యకు కారణమని వృద్ధులు చెబుతున్నారు. ఈ ఐదు గ్రామాలు తమ పరిధిలోనివేనని సింహాచలం దేవస్థానం వాదిస్తోంది. దేవస్థానానికి సుమారు 9,120 ఎకరాల భూములుండగా, అందులో 1,750 ఎకరాలు పంచగ్రామాల వివాదానికి సంబంధించినవి. ఈ సమస్య పరిష్కారానికి గుండ అప్పలసూర్యనారాయణ అధ్యక్షతన, ద్రోణంరాజు, ఇతర నేతలు సభ్యులుగా అప్పటి ప్రభుత్వం అసెంబ్లీ హౌస్ కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు 1996లో పెందుర్తి, చినగదిలి తహసీల్దార్లు సింహాచలం దేవస్థానం పేరిట రైత్వారీ పట్టాను జారీచేశారు. దీంతో దేవస్థానానికి ఈ భూములపై పూర్తి హక్కులు లభించాయి. ఆ తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2000 సంవత్సరంలో నాటి టీడీపీ ప్రభుత్వం 578 జీవోను జారీచేసి భూముల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. దీని ప్రకారం 60 గజాలలోపు స్థలాలను ఉచితంగా, ఇతర నివాసాలకు 30:70 నిష్పత్తిలో, వాణిజ్య అవసరాలకు 100 శాతం 1998 ప్రభుత్వ ధరల మేరకు క్రమబద్ధీకరణకు వీలు కల్పించింది. దీంతో సుమారు 2,485 మంది తమ స్థలాలను క్రమబద్ధీకరించుకున్నారు. మొత్తమ్మీద సుమారు 128 ఎకరాల భూముల విస్తీర్ణానికి ఎల్ఆర్‌సీలు జారీఅయ్యాయి. దేవస్థానానికి సుమారు రూ.3.45 కోట్లు ఆదాయం లభించింది. కాగా 578 కంటే ఉత్తమమైన జీవో ఇస్తామని వైఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే సమయంలో దేవదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలంటూ కొందరు పీఠాధిపతులు హైకోర్టును ఆశ్రయించడంతో భూముల క్రమబద్ధీకరణపై న్యాయస్థానం స్టే విధించింది. కాగా 2019 ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం 229 నంబరుతో భూముల క్రమబద్ధీకరణకు మరో జీవోను జారీచేయగా, అందులో లోపాలున్నాయంటూ వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ జీఓ నిలిచిపోయింది. ఇదిలావుండగా అధికారంలోకి వచ్చిన వెంటనే పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని పాదయాత్ర సమయంలో జగన్మోహన్‌రెడ్డి, గత ఎన్నికల ముందు పెందుర్తి వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ హామీ ఇచ్చారు.

కమిటీలతోనే వైసీపీ కాలయాపన

గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు సమస్యకు పరిష్కారం లభిస్తుందని పంచగ్రామాల వాసులు ఎదురుచూశారు. అయితే వైసీపీ ప్రభుత్వ దేవదాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కమిటీ వేసింది. ఇందులో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సభ్యుడు. కమిటీ పేరుతో కాలయాపన మినహా పరిష్కారం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకుపడలేదు. మూడేళ్ల క్రితం పైడివాడ అగ్రహారంలో జరిగిన ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పంచగ్రామాల భూ సమస్య న్యాయస్థానం పరిధిలో ఉండడంతో పరిష్కారం ఆలస్యమవుతోందని, ఈ కేసులను ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇదిలావుండగా ఆ గ్రామాల్లోని నివాసితులు ఇళ్ల మరమ్మతులు చేపట్టుకునేందుకు వీలు కల్పిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఈ ఆదేశాలు లోపభూయిష్టంగా ఉండడంతో ఇళ్ల మరమ్మతులకు స్పందన లభించలేదు. ఇక సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పంచగ్రామాల భూ సమస్య పరిష్కరిస్తామంటూ మరోమారు వైసీపీ నేతలు ఓట్లు దండుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

రైతుల హక్కులను గుర్తించాలి

- టీవీ కృష్ణంరాజు, సమైక్య ప్రజా రైతు సంక్షేమ కార్యదర్శి

1903 సర్వే సెటిల్‌మెంట్ రికార్డు (గిల్‌మేన్) మేరకు రైతులకు సంక్రమించిన హక్కులను గుర్తించి, పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించాలి. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతలు ఇస్తున్న హామీలు నీటిమూటలయ్యాయి. కల్లిబొల్లి కబుర్లతోనే కాలక్షేపం చేశారు. ఐదేళ్ల కాలంలో మూడు జీవోలు తెచ్చినా పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు కనిపించలేదు. మళ్లీ ఎన్నికలు రావడంతో పరిష్కారం పేరిట పాతపాట అందుకుంటున్నారు.

మరో 16 నామినేషన్లు

... 7వ పేజీ తరువాయి

సమర్పించారు. గాజువాక నియోజకవర్గానికి ప్రజాశాంతి పార్టీ అభ్యర్థిగా కిలారి ఆనంద్ ఒక సెట్, సీపీఐ (ఎం) నుంచి మరడాన జగ్గు నాయుడు రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. పెందుర్తి నియోజకవర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భగత్ పిరిడి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు.

వైసీపీ సేవలో ఆర్టీసీ

... 7వ పేజీ తరువాయి

బస్సుల కోసం ఎదురుచూసిన వారంతా తీవ్ర అసహనానికి గురయ్యారు. వృద్ధులు, చంటిపిల్లలతో విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, అనకాపల్లి, నర్సీపట్నం, వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన వారి వెతలు వర్ణనాతీతం. సిద్ధం సభకు తరలించిన బస్సుల్లో 80 శాతం నగరంతోపాటు కొత్తవలస, భీమిలి, గాజువాక వంటి శివారు ప్రాంతాలకు తిరిగేవి కావడంతో బస్‌పాస్‌లతో రాకపోకలు సాగించాల్సిన విద్యార్థులతో పాటు కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, ఉద్యోగులు సుమారు రెండు, మూడు గంటలపాటు బస్సుల కోసం వేచిఉండాల్సి వచ్చింది. గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండలేక కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించారు. ఆటోలకు ఒకేసారి డిమాండ్ పెరగడంతో ఆటోవాలాలు ఇదే అదనుగా అదనపు చార్జీలను డిమాండ్ చేశారు. తప్పనిసరి పరిస్థితి కావడంతో ఆటోవాలాలు అడిగినంత ఇచ్చి గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆర్టీసీ అధికారులు మాత్రం వైసీపీ సభకు 350 బస్సులే కేటాయించామని బుకాయిస్తున్నారు.

జనసేన పార్టీకి 'మూగి' రాజీనామా

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: జనసేన పార్టీలో కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలేదని, అందుకే తాను ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మత్స్యకార విభాగం నాయకుడు మూగి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విషయం ప్రకటించారు.

CLASSIFIEDS

ASTROLOGY

★ శ్రీ సాయిదుర్గ జ్యోతిష్యాలయం. 8 సంII లుగా స్థిరంగా ఉన్నారు. స్త్రీ / పు ప్రేమ పెళ్లి, వ్యాపారం, గ్రహదోష, వశీకరణ, ఎటువంటి సమస్యలకైనా 21 రోజులలో పరిష్కారం. SR మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. సంప్రII 7702201190 AJV_183363

EDUCATION

HOME TUITIONS

★ S.S. HOME TUITIONS. KG to PG, SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, +1, +2), Diploma & B.Tech (All Bran). Want M/F. Cont.: 7799885853, 8309358985 AJV_182854

OLDAGE HOME

★ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. మురళీనగర్. 9640428395. AJV_183244

WANTED

★ ITI/Diploma pass/fail fresher candidates required for Service Engineer post for Air Compressors in Visakapatnam. Cont. 9949201514 AJV_182879

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

REAL ESTATE

FLAT FOR SALE

★ 1650 sft. East facing 74 sq.yds. UDS Lift, Car Parking and Generator. Generator hasn't installed yet 3 yrs. old Sft. 7,500/-. Group House, 3rd floor NGGO'S Colony, Akkayapalem Area. Simmanna - 07658948288 AJV_183270

★ 3 BHK 2750 Sft. & 8 yrs. Old, Total Cupboard Works, Sea View, Each Floor One Flat, Two Car Parking, Seashark Apt., Flat No.302, near by TAJ Hotel, R.K.Beach, Vizag. Cont.: 9849188559 AJV_183096

★ 2 B/R 825 sft. N/F, Satya Sai Residency, Nr Virat Nagar, Laxminarasimha Nagar, Nr. Simhachalam Depot., Flat for Sale. Cont.: 8978623126 AJV_183243

PLOT FOR SALE

★ పినగాడి జంక్షన్ నుండి 19 కి.మీ. కె.కోటపాడు మార్గం. క్లోజింగ్ ఆఫర్ 100 sq.yds. 3,99,999 స్పాట్ రిజి. 10 gr. గోల్డ్. సంప్రII 9949506813 AJV_183361

★ రెడ్డి తుంగలం, గాజువాక 4 ప్లాట్స్ 155 sq.yds., 157 sq.yds., 156 sq.yds., 225 sq.yds. సౌత్ ఫేసింగ్ ఓపెన్ ప్లాట్స్ అమ్మకు కలవు. బ్యాంక్ లోన్. 100% geniue. సంప్రII 9985243698 AJV_183359

★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930 AJV_183247

TO-LET

★ Sai Godavari Enclave, Flat No.502, 5th Floor, East Facing 1300 sft., Near to NH, Durganagar, Madhurawada. Rent for Office purposes. Cont.: 9949129722 AJV_183358

FOR SALE

★ APIIC SEZ అచ్యుతాపురంలో 650 చ:గు:లో 2500 sft. షెడ్ & బ్యాటరీ Scrap. రీ సైక్లింగ్ యూనిట్ అమ్మకమునకు కలదు. సంప్రII 94948 56989 AJV_183364

JOBS

★ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ఫోన్: 9246234599 AJV_183246

For Advertisement Contact : 9963231176, 9966165093

నేడు ఉక్కు మహా గర్జన

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 20: స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, లేకుంటే సెయిల్‌లో విలీనం చేసేలా చూస్తామని ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం కూర్మన్నపాలెం ఉక్కు రిలే నిరాహార దీక్షల శిబిరం వద్ద ఉక్కు మహా గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పోరాట కమిటీ కో-కన్వీనర్ నీరుకొండ రామచంద్రరావు తెలిపారు. ఈ గర్జనలో రాజకీయ పార్టీల నేతలు తమ వైఖరిని చెప్పాలన్నారు. అలాగే కార్మికులకు తక్షణమే ఉక్కు యాజమాన్యం వేతన సవరణ చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహా గర్జన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులతో పాటు ఉక్కు ఉద్యోగులు, నిర్వాసితులు, అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరారు.

'ఉక్కు మహా గర్జన'ను విజయవంతం చేయాలి

కూర్మన్నపాలెం: ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా ఆదివారం ఇక్కడి దీక్షల శిబిరం వద్ద నిర్వహించనున్న ఉక్కు మహా గర్జన కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ కోరారు. శనివారం దీక్షా శిబిరంలో వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు స్టీల్‌ప్లాంట్ అంశాన్ని ప్రధానంగా తమ మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ఉక్కు కర్మాగారానికి ప్రాధానం ఇచ్చే పార్టీలకే తాము అండగా ఉంటామన్నారు. వందలాది రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ ఉక్కు కమాండెంట్ మహ్మద్ హనీఫ్‌కు పదోన్నతి



ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 20: స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహ్మద్ హనీఫ్‌కు సీనియర్ కమాండెంట్‌గా పదోన్నతి లభించింది. 2022 ఫిబ్రవరి రెండున స్టీల్‌ప్లాంట్‌లో కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఇప్పుడు సీనియర్ కమాండెంట్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

నేడు చిత్రలేఖనం పోటీలు

విశాఖపట్నం, ఏప్రిల్ 20: మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్టు గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తెలిపారు. శనివారం ఆయన ఎంవీపీ కాలనీలోని ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. డ్రాయింగ్ షీట్‌ను తామే సమకూరుస్తామని, ఇతర సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలన్నారు.

ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో నూతన ఓపీడీ ప్రారంభం

విశాఖపట్నం, ఏప్రిల్ 20: రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలందించేందుకు వీలుగా హనుమంతువాక వద్ద ఉన్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో నూతన ఓపీడీ విభాగాన్ని శనివారం ప్రారంభించారు. లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా తెలిపారు. రెటినా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విభాగంలో 12 గదులు, వంద మంది వేచి ఉండేందుకు వీలుగా సువిశాల హాలును నిర్మించారు. కార్యక్రమంలో ఈడీ రవికుమార్, హెచ్‌ఆర్ హెడ్ నర్సింహరావు, వరలక్ష్మి జీఎంఆర్ క్యాంపస్ హెడ్ డాక్టర్ వీరేంద్ర సచ్‌దేవ్, రెటీనా విభాగాధిపతి డాక్టర్ అవినాశ్ పతంగె పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **పారిజాత పర్వం:** సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
● **టెనెంట్:** శారద, విశేష్ (గోపాలపట్నం), తాతా (తగరపువలస)
● **గీతాంజలి మళ్ళీ వచ్చింది:** మెలోడి, గోకుల్, శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి),
● **ది ఫ్యామిలీ స్టార్:** కామేశ్వరి, నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
● **టిల్లు స్క్వేర్:** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
● **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్:** శ్రీవెంకటేశ్వర, కిన్నెర, లక్ష్మీకాంత్ (గాజువాక)
● **మంజుమ్మెల్ బోయ్స్:** శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
● **మార్కెట్ మహాలక్ష్మి:** శ్రీలీలామహల్, సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 22, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 28, బీరకాయలు 42, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 22, క్యారెట్ 36, దొండకాయలు 30, బంగాళదుంపలు 25, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 38, బరబాటి 32, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 32, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 110, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 60, ఆగాకర 72, పొటల్స్ 70, కీర దోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 38, కంద 60, దేముడుచిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)
(వంద - రూ.లలో)

విశాఖపట్నం	411
విజయనగరం	415
శ్రీకాకుళం	415

చికెన్ ధరలు
బ్యాగ్

రైతు ధర	-- 110
ఫారం ధర	-- 130
విత్ స్కిన్	-- 230
స్కిన్‌లెస్	-- 240

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



కూర్మన్నపాలెం బస్టాప్‌లో బస్సుల కోసం వేచివున్న ప్రయాణికులు



షీలానగర్‌లో మండుటెండలో నిరీక్షిస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు



పాత గాజువాక కూడలిలో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

జగన్ సభకు బస్సులు.. జనాలకు తిప్పలు

గమ్య స్థానాలకు చేరేందుకు మండుటెండలో ప్రయాణికుల పడిగాపులు

చేసేది లేక ఆటోలను ఆశ్రయించిన ఎంతోమంది ఉద్యోగులు, కార్మికులు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 20: సీఎం జగన్ సభ ఎక్కడ జరిగినా ప్రయాణికులు హడలెత్తిపోతున్నారు. వందల సంఖ్యలో జనాలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను వినియోగిస్తుండడంతో వివిధ ప్రాంతాలకు రాకపోకలు చేయాల్సిన ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అనేక బస్సులను జగన్ సభకు తరలించడం.. ఉన్న కొద్దిపాటు సర్వీసులు సమయానికి రాక శనివారం మండుటెండలో గంటల తరబడి ప్రయాణికులు వేచివుండాల్సి వచ్చింది. ఉదయం విధులకు వెళ్లాల్సిన ఉద్యోగులు, కార్మికులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సులు లేక నానాపాట్లు పడ్డారు. చాలామంది చేసేది లేక ఆటోలను ఆశ్రయించారు. సీఎం సభ ఎక్కడ జరిగినా తమకు ఇబ్బందులు తప్పడం లేదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా శనివారం అనకాపల్లి జిల్లా జగన్ సిద్ధం సభకు జనాలను తరలించేందుకు స్టీల్ సిటీ డిపో నుంచి 40 బస్సులు వెళ్లినట్టు తెలిసింది.



ఆటోను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

ఆటోలను ఆశ్రయించిన ప్రయాణికులు

గాజువాక: ఆర్టీసీ బస్సులు జగన్ సిద్ధం సభకు తరలివెళ్లటంతో గాజువాకలో ప్రయాణికులు నానాపాట్లు పడ్డారు. పాత గాజువాక జంక్షన్ నుంచి నిత్యం వేలాది మంది ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే శనివారం ఉదయం నుంచి బస్సుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో రోడ్డుపైకి వచ్చిన ప్రయాణికుల్లో అత్యధికులు గత్యంతరం లేక ఆటోలను ఆశ్రయించారు. ఇదే అదనుగా పలువురు ఆటో డ్రైవర్‌లు ఎక్కువ మొత్తంలో నగదు డిమాండ్ చేశారు.

మండుటెండలో ఇబ్బందులు పడుతూ..

అక్కిరెడ్డిపాలెం: సమయానికి బస్సులు రాకపోవడంతో శనివారం ఉదయం యథావిధిగా కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు పలు సంస్థల ఉద్యోగులు, కార్మికులు బస్టాప్‌ల వద్ద గంటలకొద్దీ నిరీక్షించారు. ఒకవైపు ఎండ తీవ్రత.. మరోపక్క సమయానికి కాలేజీలు, ఉద్యోగ ప్రదేశాలకు వెళ్లాలన్న ఆతృతతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. షీలానగర్, నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం, బీహెచ్‌పీవీ బస్టాప్‌ల వద్ద ఎంతసేపు వేచివున్నా బస్సులు రాకపోవడంతో వారు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఆటోలను ఆశ్రయించారు. చాలా మంది విద్యార్థులు అధిక మొత్తం ఆటోలకు చెల్లించలేక ఇంటిముఖం పట్టారు. జగన్ సిద్ధం సభల కోసం బస్సులను తరలించి తమను మండుటెండలో ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

మల్కాపురం పరిసర ప్రాంతాల్లో..

మల్కాపురం: ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేక పారిశ్రామిక ప్రాంతంలోని ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, విద్యార్థులు గమ్య స్థానాలకు చేరుకునేందుకు అవస్థలు పడ్డారు. ఠారెత్తించిన ఎండలో ఎంతసేపు వేచివున్నా బస్సులు రాకపోకవడంతో చివరకు చాలామంది ఆటోలను ఆశ్రయించారు. శ్రీహరిపురం రోడ్డులో అయితే రెండు పక్కలా బస్ షెల్టర్లు లేకపోవడంతో మండుటెండలో జనం అవస్థలు వర్ణనాతీతంగా మారింది.

సింహాచలం డిపో నుంచి 70 బస్సులు

ఎన్.ఎ.డి.జంక్షన్/వేపగుంట: సీఎం జగన్ సభ కోసం సింహాచలం డిపో నుంచి 70 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. ఈ డిపోలో సుమారు 130 బస్సులు రోజూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తుండేవి. శనివారం అరకొర బస్సులే తిరగడంతో జనం ఇబ్బందులు పడ్డారు. సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్టాపులలో గంటలకొద్దీ కొద్ది వేచి ఉండాల్సి వచ్చింది. వచ్చిన బస్సులు ఎక్కాలన్నా అవి రద్దీగా ఉండడంతో చాలామంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకున్నారు. వేపగుంట, నాయుడుతోట, ఎన్ఏడీ హైవేలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎంతోసేపు మండుటెండలో వస్సుల కోసం నిరీక్షించారు. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లాల్సిన వారు రైళ్లను, మరికొంతమంది ఆటోలను ఆశ్రయించారు.

ప్రైవేటు బస్సులను వాడుకోవచ్చుగా..



-హరి, కూర్మన్నపాలెం

పిఠాపురం వెళ్లేందుకు బస్సు కోసం వచ్చి మండుటెండలో గంటన్నరకు పైగా వేచి ఉన్నాను. ఎంతసేపటికీ బస్సులు రాకపోవడంపై ఆరా తీస్తే సీఎం జగన్ సభ కోసం ఆర్టీసీ బస్సులను తరలించినట్టు తెలిసింది. రాజకీయ నాయకుల సభల కోసం ఆర్టీసీ బస్సులను తరలిస్తే ప్రయాణికుల పరిస్థితి ఏమిటి. సమయానికి బస్సులు రాకపోవడంతో ఎంతోమంది ప్రయాణికులు ఎండలో నరకయాతన అనుభవిస్తున్నారు. అర్జెంట్ పనిమీద ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులకు గురవుతారో పాలకులు అర్థం చేసుకోవాలి. ఎంతసేపైనా నీడలో వేచివుండి పిఠాపురం వెళతాను. ప్రజలు ఇబ్బందులు పడకుండా రాజకీయ పార్టీల నేతల సభల కోసం ప్రైవేటు బస్సులను వినియోగించుకుంటే బాగుంటుంది.

ఆనంద్‌కుమార్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండి

'ఆడారి' సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి



ములగాడలో ప్రచారంలో పాల్గొన్న పిళ్లా రమాకుమారి, తదితరులు

మల్కాపురం, ఏప్రిల్ 20: వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఆదరించి గెలిపించవలసిందిగా ఆయన సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 58వ వార్డు పరిధి ములగాడ పరిసర ప్రాంతాల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. వైసీపీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, ఇప్పటికే అనేక సంక్షేమ పథకాల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు వైసీపీ అండగా నిలిచిందని ఓటర్లకు వివరించారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న సమయంలోనే ఆనంద్‌కుమార్ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 'పశ్చిమ'ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని రమాకుమారి వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ పాలనలో జరిగిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆనంద్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వైసీపీ వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస రాజు (పొడుగు రాజు), నాయకులు అప్పలరెడ్డి, గుమ్మిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

91వ వార్డులో బెహరా భాస్కరరావు ప్రచారం

గోపాలపట్నం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీరాణిని గెలిపించవలసిందిగా జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 91వ వార్డు గోపాలపట్నంలోని ప్రశాంతినగర్‌లో ఆయన ప్రచారాన్ని చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోపాలపట్నంలో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

గాజువాకలో మూడు నామినేషన్లు

గాజువాక, ఏప్రిల్ 18: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గాజువాక నియోజకవర్గానికి శనివారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈఆర్వో డి.లక్ష్మారెడ్డి అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు. సీపీఎం నుంచి మరడాన జగ్గునాయుడు, ప్రజాశాంతి పార్టీ నుంచి కేఏ పాల్‌తో పాటు జనవాహిని పార్టీ నుంచి చోడవరపు శంకర్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు గాజువాక అసెంబ్లీ స్థానానికి మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల నిబంధనలను అందరూ తప్పనిసరిగా పాటించాలని ఈఆర్వో లక్ష్మారెడ్డి కోరారు.

పెందుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి..

పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసులో ఒక నామినేషన్ దాఖలైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిరిడి భగత్ నామినేషన్ పత్రాలను ఈఆర్వో శేషశైలజకు అందజేశారు. ఇప్పటివరకు 13 నామినేషన్లను స్వీకరించినట్టు ఆమె తెలిపారు. కాగా కార్యాలయ పరిసరాల్లో పటిష్ఠ బందోబస్తు ఉంది.

వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు



74వ వార్డులో ప్రచారం చేస్తున్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

గాజువాక, ఏప్రిల్ 20: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అన్ని వర్గాల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైసీపీ ప్రభుత్వానికి అతి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 74వ వార్డు పరిధి నెహ్రూనగర్, దయాల్‌నగర్ లోవ, దయాల్‌నగర్, క్వారీ రోడ్డు, కొండవాలు ప్రాంతాల్లో శనివారం ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది కూటమి ప్రభుత్వమని, కూటమి విజయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గాజువాకలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజల నుంచి సానుకూలత లభిస్తుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమానికి అనేక చర్యలు చేపడతామన్నారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గాజువాకలో ఉంటూ ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తి ఇక్కడ ప్రస్తుత వైసీపీ అభ్యర్థి అని, ఆయనకు ఇక్కడి ప్రజలకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. అనకాపల్లి ప్రజలు ఛీకొడితే ఆయన ఇక్కడకు వచ్చారని విమర్శించారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా తాము భయపడేదే లేదన్నారు. దుర్మార్గ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ప్రజలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నెల 24న వేయనున్న నామినేషన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయనకు విన్నవించగా, అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జనసేన ఇన్‌చార్జి కోన తాతారావు, కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, నాయకులు వి.కొండ బాబు, సత్యారావు, రమణ, జె.గంగరాజు, డి.శ్రీను. శ్రీను, కె.రాజు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



నందమూరినగర్‌లో ప్రచారంలో పాల్గొన్న పి.గణబాబు, తదితరులు

ప్రజా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పి.గణబాబు

గోపాలపట్నం, ఏప్రిల్ 20: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పి.గణబాబు అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కోరారు. 92వ వార్డు నందమూరినగర్‌లో శనివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చిరకాల సమస్యలను పరిష్కరించామన్నారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించడంతో పాటు వైసీపీ అరాచక పాలన గురించి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 20: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను శనివారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఇక్కడి పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, నాయకులు శివప్రసాద్, ఎ.దీప్తి, ఎం.పెంటిరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే 73వ వార్డులో తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలునాయుడు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో కేక్ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు

పెందుర్తి: చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఇక్కడి టీడీపీ కార్యాలయంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగి పరమేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, కె.సుందరరావు, ఎస్.శంకరరావు, పి.జితేంద్ర, రాజేంద్రప్రసాద్, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.



పెందుర్తిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు

పెదగంట్యాడ: టీడీపీ 76వ వార్డు కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.సుదర్శనరావు, పంచదార్ల ఉగ్రం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: జీవీఎంసీ 52వ వార్డు పరిధి మర్రిపాలెం వుడా కాలనీలో చంద్రబాబు చిత్రపటం వద్ద టీడీపీ వార్డు అధ్యక్షుడు వాసుదేవరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. అలాగే మర్రిపాలెం రైతుబజారు, ఆటో స్టాండ్, పార్కు పరిసరాల్లో మజ్జిక ప్యాకెట్లు, స్వీట్లు, పండ్లను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు.

కూర్మన్నపాలెం: చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే తెలుగు తమ్ముళ్ల ధ్యేయం కావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ పిలుపునిచ్చారు. చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని వడ్లపూడిలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్ రాజు, డీవీ అప్పారావు, దినేశ్, భాస్కరరాజు, దానయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.

అశ్వ వాహనంపై ఊరేగిన కల్యాణ వేంకటేశ్వరుడు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 20: జీవీఎంసీ 87వ వార్డు పరిధి రాజులపాలెంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారికి సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకాలు చేశాక శోభాయమానంగా అలంకరించి పూజలు చేశారు. మధ్యాహ్నం చేపట్టిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీవారిని అశ్వవాహనంపై ఆసీనులను చేసి పురవీధుల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు. మహిళలు అన్నమాచార్యుని భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యు.వి.కాశీరాజు, వైస్ చైర్మన్ బి.అశోక్‌కుమార్‌రాజుతో ప్రతినిధులు కృష్ణంరాజు, ఎస్.చంద్రశేఖర్, కేవీఎస్ఎన్ రాజు, వరహాలబాబు, రామచంద్ర రాజావర్మ, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.



అశ్వ వాహనంపై శ్రీవారిని ఊరేగిస్తున్న దృశ్యం

'వైసీపీ హయాంలో మే డే వేడుకులకు కార్మికులు దూరం'

అగనంపూడి, ఏప్రిల్ 20: వైసీపీ ఐదేళ్ల పాలనలో మేడే ఉత్సవాలకు కార్మికులు దూరం అయ్యారని ఉక్కు కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం కొండయ్యవలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో మే డే సందర్భంగా కార్మికుల విశిష్ట సేవలను గుర్తించి నగదు ప్రోత్సాహకాలు, శ్రమశక్తి అవార్డుల అందజేసి సత్కరించేవారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక సంక్షేమాన్ని విస్మరించడంతో పాటు మే డే ఉత్సవాలను దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే ఉత్సవాలు నిర్వహించని ప్రభుత్వంగా వైసీపీ రికార్డు సాధించిందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, ఎం.నరసింగరావు, ఎ.శ్రీనివాసరావు, డి.పైడికొండ, వి.రాము, తదితరులు పాల్గొన్నారు.

WANTED TEACHERS
PRE-PRI : MOTHER TEACHER
PRIMARY : HINDI
HIGHER : ENGLISH
AMAR E.M SCHOOL
PENDURTHI
Cell: 9494633698

చదరంగంలో ఉచిత శిక్షణ

మురళీనగర్, ఏప్రిల్ 20; మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌లో బాలలకు చదరంగం ఆటలో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచి మే నెల 4వ తేదీ వరకు 12 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. చెస్ మాస్టర్ ఉమాపతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి చెస్‌లో మెలకువలు నేర్పించనున్నారు. బాలలకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులతో పాటు పాల్గొన్నవారందరికీ ప్రశంసా పత్రాలు అందిస్తామని అన్నారు. వివరాలకు ఫోన్ 94901 84360, 94404 01874 సంప్రదించాలని కోరారు.

'వాసుపల్లి' నామినేషన్


మహారాణిపేట, ఏప్రిల్ 20: ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ నా మినేషన్ దాఖలు చేశారు. వైసీపీ అభ్యర్థిగా శనివారం మహారాణిపేట మండల రెవెన్యూ కార్యాలయంలో మూడుసెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయం, వన్‌టౌన్‌లోని శ్రీకనక మహాలక్ష్మి ఆలయాల్లోపూజలు నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా చౌల్ట్రీలోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్వోకు సమర్పించారు. వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా... 31వ వార్డు కార్పొరేటర్

ఈ సందర్భంగా వాసుపల్లితోపాటు మరో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఒకరు 31 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ జే బిపిన్ కుమార్ జైన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు. మరొకరు భారతీయ రాష్ట్రదళ్ పార్టీ అభ్యర్థిగా గుంటు దుర్గాప్రసాద్ నామినేషన్ వేశారు.

బాధిత నేతకు ఆర్థిక సాయం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: జీవీఎంసీ పరిధి 31 వ వార్డు వైసీపీ వార్డు సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ 31వ వార్డు నాయకులు బత్తిన నాగరాజు రూ. 10 వేల సాయం అందించారు. శ్రీనివాసరావు ఇటీవల పక్షవాతానికి గురయ్యారు. అలాగే, ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నట్టు తెలి యడంతో నాగరాజు శనివారం పాతజైల్‌రోడ్డులోని పల్లా శ్రీనివాసరావుకు ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొన్ని మందులతోపాటు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.





వంశీకృష్ణకు జ్ఞానాపురంలో హారతితో స్వాగతిస్తున్న మహిళ



సెంట్రల్ పార్కులో యువతతో కలిసి క్రికెట్ ఆడుతున్న వంశీకృష్ణ

'దక్షిణం'లో గెలుపు కూటమిదే..

- జనసేన అభ్యర్థి వంశీకృష్ణ
- వార్డుల్లో విస్తృత ప్రచారం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: దక్షిణ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులకు ప్రజాదరణ బాగుందని, ఈస్థితిలో గెలుపు తమదేనని జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. జీవీఎంసీ పరిధి 31వ వార్డులోని సిటీ సెంట్రల్ పార్కులో కూటమి జనసేన అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ శనివారం ప్రచారం నిర్వహించారు. ఉదయం వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ గాజుగ్లాసు, సైకిల్ గుర్తులకు ఓటేయాలని అభ్యర్థించారు.పార్కులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో క్రికెట్ ఆడుతున్నవారి వద్దకువెళ్లి యువతతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. వ్యాయామం చేస్తున్న వారిని పలకరించి ఆరోగ్యంపై మాట్లాడారు. యువత దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే మీరేనంటూ...సెల్ఫీలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిక

దక్షిణ నియోజకవర్గ నేత , మహేష్‌బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ మద్ది రాజశేఖరరెడ్డి జనసేన పార్టీలోకి చేరారు. 31వ వార్డులోని కృష్ణాగార్డెన్స్‌లోని కార్యాలయంలో శనివారం వంశీకృష్ణ కండువా వేసి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, నాయకులు శివప్రసాద్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు అర్జున్, రూప, బద్రీ పాల్గొన్నారు.

జ్ఞానాపురం: వంశీకృష్ణ జ్ఞానాపురం పరిసరాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా తనను, లోక్‌సభ అభ్యర్థి శ్రీభరత్‌కు గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ వీధికి తమను ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని చెప్పారు.టీడీపీ అధ్యక్షుడు అయితా మధుబాబు, జనసేన అధ్య క్షుడు అందోని శేఖర్, బీజేపీ అధ్యక్షుడు వంకా సంజీవరావు, నాయకులు అయితా రవిబాబు, గవర రమణ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వ వైభవం

- ఉత్తర నియోజవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

కంచరపాలెం, ఏప్రిల్ 20: గాడి తప్పి చిన్నాభిన్నమైన రాష్ట్రానికి పూర్వవైభవం పాలనా అనుభవం ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఉత్తర నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు అ న్నారు. జీవీఎంసీ 47 వ వార్డులో భారీ సంఖ్యలో హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. ఏ వర్గం ప్రజలను చూసినా అసంతృప్తితోనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ సుభిక్షంగా మారాలన్నా.. పారదర్శక పాలనందించాలన్న కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా ఈఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముందుగా కప్పరాడ జంక్షన్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నాయకుల సమక్షంలో చంద్రబాబు జన్మదినోత్సవం పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. వచ్చే జన్మదినాన్ని చంద్రబాబు సీఎం హోదాలో ప్రజల సమక్షంలో జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కప్పరాడ, జగ్జీవన్ నగర్, స్లీపర్‌కాలనీ, రాంజీ ఎస్టేట్ తదితర ప్రాంతాల మీదుగా ఆయన ప్రచారం చేశారు. ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి భరత్ సోదరుడు భరద్వాజ్, టీడీపీ సీనియర్ నాయకుడు సనపల వరప్రసాద్, యాగాది ఆదిలక్ష్మి, మోర్తా రాజారావు, ఈతలపాక సుజాత, శ్రీను, జి. అరుణ్‌బాబు, ఫణి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు

రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీఏకు మద్దతు

- లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ

సీతంపేట, ఏప్రిల్ 20:ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసమస్యలు పరిష్కారానికి ఎన్డీయే కూటమి గెలవాల్సిన అవస రం ఉందని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనా లోపాలు రాజకీయ విద్వేషాలు, కుంటుపడిన అభివృద్ధి, అసంపూర్తిగా మిగిలిన సాగు, తాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై లోతుగా విశ్లేషించి లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్ కూటమికి సంపూర్ణ మద్దతు పలికారన్నారు. ముఖ్యమంత్రి జగన్ అలవికాని సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాని సంక్షోభంలో నెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో యువతకి ఉపాధి అవకాశాలు లేవని, స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులనూ రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు.ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు ఎంఎస్ఎన్ మూర్తి, పక్కీ శంకర్, మహిళా నేత బి.రాజ శ్రీజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జి

నగరంలో నేడు సీఎం రోడ్‌షో

విశాఖపట్నం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం నగరంలో రోడ్ షో నిర్వహించనున్నారు. శనివారం అనకాపల్లి జిల్లాలో బస్సు యాత్ర చేపట్టిన ఆయన సబ్బవరం మండలం చిన్నయ్యపాలెంలో రాత్రి బస చేశారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అక్కడినుంచి బస్సులో బయలుదేరి పినగాడి జంక్షన్, లక్ష్మీపురం, వేపగుంట జంక్షన్ మీదుగా గోపాలపట్నం చేరుకుంటారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఎన్ఏడీజంక్షన్, అక్కయ్యపాలెం, హనుమంతవాక జంక్షన్ మీదుగా పీఎం పాలెంలోని ఎంవీవీ సిటీ వద్దకు చేరుకుని రాత్రి బస చేస్తారు.

'కార్మికుల భద్రతలో నిర్లక్ష్యం తగదు'

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భ ద్రతకు వీలుగా విధిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఎస్.కనకారావు కోరారు. శనివారం డాబాగార్డెన్స్ ఓ సమావేశ మందిరంలో సీఎఫ్‌టీయూఐ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం, వారి భద్రత,ఆరోగ్య సమస్యల నివారణ చర్యలపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్మికుల రక్షణకు యాజమాన్యాలు ప్రభుత్వాలు ఐఎల్‌వో చట్టాల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నిర్మాణ్ మజ్దూర్ పంచాయతీ అడిషనల్ సెక్రటరీ గీతా రామకృష్ణన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ నోడల్ ఆఫీసర్ డా.మానివేళన్, ఏయూ ప్రొఫెసర్‌వెంకటరమణ ఉన్నారు.

CLASSIFIEDS

ASTROLOGY

★ శ్రీ సాయిదుర్గ జ్యోతిష్యాలయం. 8 సంగలుగా స్థిరంగా ఉన్నారు. స్త్రీ / పు ప్రేమ పెళ్ళి, వ్యాపారం, గ్రహదోష, వశీకరణ, ఎటువంటి సమస్యలకైనా 21 రోజులలో పరిష్కారం. SR మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. సంప్ర॥ 7702201190 AJV_183363

EDUCATION

HOME TUITIONS

★ S.S. HOME TUITIONS. KG to PG, SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, +1, +2), Diploma & B.Tech (All Bran). Want M/F. Cont.: 7799885853, 8309358985 AJV_182854

OLDAGE HOME

★ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. మురళీనగర్. 9640428395. AJV_183244

WANTED

★ ITI/Diploma pass/fail fresher candidates required for Service Engineer post for Air Compressors in Visakapatnam. Cont. 9949201514 AJV_182879

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

REAL ESTATE

FLAT FOR SALE

★ 1650 sft. East facing 74 sq.yds. UDS Lift, Car Parking and Generator. Generator hasn't installed yet 3 yrs. old Sft. 7,500/-. Group House, 3rd floor NGGO'S Colony, Akkayapalem Area. Simmanna - 07658948288 AJV_183270

★ 3 BHK 2750 Sft. & 8 yrs. Old, Total Cupboard Works, Sea View, Each Floor One Flat, Two Car Parking, Seashark Apt., Flat No.302, near by TAJ Hotel, R.K.Beach, Vizag. Cont.: 9849188559 AJV_183096

★ 2 B/R 825 sft. N/F, Satya Sai Residency, Nr Virat Nagar, Laxminarasimha Nagar, Nr. Simhachalam Depot., Flat for Sale. Cont.: 8978623126 AJV_183243

PLOT FOR SALE

★ పినగాడి జంక్షన్ నుండి 19 కి.మీ. కె.కోటపాడు మార్గం. క్లోజింగ్ ఆఫర్ 100 sq.yds. 3,99,999 స్పాట్ రిజి. 10 gr. గోల్డ్. సంప్ర॥ 9949506813 AJV_183361

★ రెడ్డి తుంగలం, గాజువాక 4 ఫ్లాట్స్ 155 sq.yds., 157 sq.yds., 156 sq.yds., 225 sq.yds. సౌత్ ఫేసింగ్ ఓపెన్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. బ్యాంక్ లోన్. 100% geniue. సంప్ర॥ 9985243698 AJV_183359

★ VUDA Plot - 179 sq.yds. S/F 33 ft. Road, Simhapuri Layout, BRTS 200 ft. Road 1/2 km Simhachalam to Vepagunta Road. Cont.: 8309494629, 9885180930 AJV_183247

TO-LET

★ Sai Godavari Enclave, Flat No.502, 5th Floor, East Facing 1300 sft., Near to NH, Durganagar, Madhurawada. Rent for Office purposes. Cont.: 9949129722 AJV_183358

FOR SALE

★ APIIC SEZ అచ్యుతాపురంలో 650 చ॥గ॥లో 2500 sft. షెడ్ & బ్యాటరీ Scrap. రీ సైక్లింగ్ యూనిట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 94948 56989 AJV_183364

JOBS

★ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. ఫోన్: 9246234599 AJV_183246

For Advertisement Contact : 9963231176, 9966165093

సీఎం రమేశ్ గెలుపుతో అనకాపల్లి అభివృద్ధి

- కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి

అనకాపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభు త్వంలో అనేక మంది పెద్దల తో మంచి సంబంధాలున్న సీఎం రమేశ్ లాంటి సమర్థత గల నాయకుల గెలుపుతో అనకాపల్లితో పాటు రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని మాజీ కేంద్ర మంత్రి, మెగాస్టార్ చిరంజీవి అన్నారు. హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసంలో ఆయనను సీఎం రమేశ్, పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి మా ట్లాడుతూ రాజకీయాల గురించి చాలా సంవత్సరాల తరువాత మాట్లాడుతున్నానని, ఇద్దరు మిత్రుల కలయికతో మాట్లాడాల్సి వస్తున్నదన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్, చంద్రబాబు, కేంద్రంలో మోదీతో కలిసి ఒక కూటమిగా ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ఏర్పడడం మంచి పరిణా మ మన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంచకర్ల రమేశ్‌బాబు పోటీ చేయడం ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదప డుతుం దని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే ఇటువంటి నాయకులను గెలిపించాల్సిన అవసరం ఉందని చిరం జీవి తెలిపారు.



చిరంజీవికి పుష్పగుచ్ఛమిస్తున్న సీఎం రమేశ్, పక్కన పంచకర్ల

సీఎం రమేశ్ నామినేషన్ కార్యక్రమానికి రాజ్‌నాథ్‌సింగ్

బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్ర మానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరుకానున్నారు. సీఎం రమేశ్ అనకాపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించి ఆ రోజు ఉదయం 11.30 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టికి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

వాసుపల్లి గణేష్‌కుమార్‌పై నాలుగు కేసులు

- ఒక కేసులో ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా
- వాసుపల్లి పేరిట ఆస్తులు రూ.18.85 కోట్లు
- భార్య పేరిట రూ.19.05 కోట్లు

మహారాణిపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): విశాఖ దక్షిణ అసెంబ్లీ స్థానానికి సిటింగ్ వైసీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్తులు, అప్పుల వివరాలు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇంకా వాసుపల్లిపై ఉన్న కేసులు వివరాలు వెల్లడించారు. మర్రిపాలెం తన ఇంటి పక్కన ఉన్న వ్యక్తితో ఏర్పడిన స్థల వివాదంపై వాసుపల్లికి జిల్లా కో ర్టు నాలుగు నెలల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. దీనిపై వాసుపల్లి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై మరో రెండు కేసులు, ప్రజాందోళనకు సం బంధించి మరో కేసు నమోదైంది. కాగా, వాసుపల్లి గణేష్‌కుమార్‌కు రూ. 18..85 కోట్లు, అతని భార్య ఉషారాణి పేరిట రూ.19.05 కోట్ల చర, స్థిరాస్తులు న్నాయి. వాసుపల్లి వద్ద రూ.5.25 ల క్షలు, భార్య ఉషారాణి వద్ద రూ.1.75 లక్షలు, కుమారుల వద్ద రూ.75 వేల నగదు ఉంది.వాసుపల్లివివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం రూ.11.56 కోట్లు, అతని సతీమణి ఉషారాణి రూ. 11.88 కోట్లు రుణం తీసుకున్నారు.

ఆరు వంట గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 20: వంట గ్యాస్ సిలిండర్లను వినియోగిసున్న టిఫిన్ దుకాణాలు, హోటల్స్‌పై సివిల్ సప్లై విభాగం సర్కిల్-2 ఏఎస్‌ఓ, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, రమేష్, భారతి, మురళీ దాడులు చేశారు. రైల్వే న్యూకాలనీ, దొండపర్తి పరిధిలో ఆయా దుకాణాలనుంచి ఆరు సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే క్రికెట్ టోర్నీ ఫైనల్స్‌లో ఎలక్ట్రికల్ శాఖ

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 20: వాల్తేరు రైల్వే అంతర్ డివిజన్ క్రికెట్ చాంపియన్‌షిప్ టోర్నీలో ఎలక్ట్రికల్ (ఓపీ) ఫైనల్స్‌కు చేరింది. రైల్వే క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి సెమీస్‌లో ఎలక్ట్రికల్ (ఓపీ) 31 పరుగుల తేడాతో డీజిల్ లోకోషెడ్(డీఎల్ఎస్)పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు రైల్వే పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి గల్లా భాస్కరరావు ముఖ్యఅతిథిగా హాజరై క్రికెటర్లను అభినందించారు. రైల్వే స్పోర్ట్సు ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, క్రికెట్ కార్యదర్శి నరేంద్ర, దీపక్ పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం



దుర్గాలమ్మ గుడివద్ద వేడుకల్లో టీడీపీ నాయకులు



46వ వార్డులో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 20: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినోత్సవం శనివారం 26వ వార్డు చిన్నారలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముక్కా శ్రావణి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్, కార్యదర్శి పెద్ద లక్ష్మణ్, సీతమ్మధార మండల బీజేపీ అధ్యక్షుడు నాగడమూడి నానాజీ, తదితరులు పాల్గొన్నారు. 46వ వార్డు పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పుక్కళ్ల పైడికొండ కేక్ కట్ చేశారు. నాయకులు యెర్రిపిల్లి అప్పారావు, మైలపల్లి శ్రీను, లక్ష్మీ లావణ్య, శ్యామ్, జోష్, సునీల్, దేముడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాన్ని మంచిరోజులు

పూర్ణామార్కెట్: చంద్రబాబు తోనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పేర్కొన్నారు. శనివారం దుర్గాలమ్మ గుడి వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కేక్ కట్ చేశారు.అనంతరం పూర్ణామార్కెట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు బుచ్చారామిరెడ్డి, చిన్ని రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపై కపట ప్రేమ

... 7వ పేజీ తరువాయి

క్రితం (డిసెంబరు, 2019) ప్రజల అవసరాల కోసం చేపట్టిన పనులు పూర్తి చేయించడంలో శ్రద్ధ చూపని ఆయన..కోర్టులో అడ్డంకులున్నా సరే ఖాతరు చేయకుండా తన కోసం రుషికొండపై క్యాంపు కార్యాలయాన్ని మాత్రం పూర్తిచేయించుకున్నారు. ఇవన్నీ చూసి విశాఖ ప్రజలకు ఆయనపై విశ్వాసం పోయింది. ఏమి చేశారని మళ్లీ 'మేమంతా సిద్ధం' అంటూ వస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

సీఎం పట్టించుకోని ప్రాజెక్టులు ఇవే..

- కాపులుప్పాడలోని 15 ఎకరాల్లో నేచురల్ హిస్టరీ పార్క్, మ్యూజి యం అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు శంకుస్థాపన చేశారు. దీని అంచనా వ్యయం రూ.88 కోట్లు. కేంద్రం రూ.38 కోట్లు ఇవ్వగా, వీఎంఆర్‌డీఏ ద్వారా రూ.50 కోట్లు పెట్టాల్సి ఉంది. దీనికి ఇప్పటివరకూ ఢిల్లీకి డీపీఆర్ పంపలేదు. దీనిపై ఏనాడూ సీఎం సమీక్షించలేదు.
- ఉమ్మడి విశాఖ జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఏరియా అచ్యుతాపురం. అక్కడ ఏపీ సెజ్‌తో పాటు బ్రాండిక్స్, ఏసియన్ పెయింట్స్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో పనిచేసే వేలాది మంది కార్మికులు ఎలమంచిలి, గాజువాక, అనకాపల్లి, పరవాడ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అక్కడ ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది లేకుండా గాజువాక దగ్గర రఘురామ్ లేఅవుట్ నుంచి ఏపీ సెజ్ వరకు 4.38 కి.మీ. పొడవైన రహదారిని 100 అడుగుల వెడల్పుతో నిర్మించడానికి, అచ్యుతాపురం జంక్షన్‌ను అందంగా, విశాలంగా తీర్చిదిద్దే ప్రాజెక్టుకు రూ.27.13 కోట్లతో శంకుస్థాపన చేశారు. పాత రహదారి పూర్తిగా పాడైపోయినా సరే కొత్త రహదారి నిర్మాణానికి ఇంకా పనులు ప్రారంభించలేదు.
- సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ ఉద్యోగ భవన్ ముందున్న ఖాళీ స్థలంలో రూ.80 కోట్లతో మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. అందులో 510 కార్లు, 792 బైకులు పార్కు చేసుకునేలా ప్లాన్ చేశారు. ఆ పైన మరో ఐదు ఫ్లోర్లు వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తామని చెప్పారు. ఈ పనులు ఇంకా నత్తనడకన సాగుతున్నాయి. వీఎంఆర్‌డీఏ కార్యాలయం ముందున్న ప్రాజెక్టే ఇలా సాగుతున్నదంటే..మిగిలినవి ఎలా ఉంటాయో చెప్పాల్సిన అవసరం లేదు.
- ఆర్‌కే బీచ్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో సీ హ్యారియర్ ప్రాజెక్టుతో పాటు మరో రూ.30 కోట్లతో ఆర్టిఫిషియల్ నేవీ మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కింద మీద పడి సీ హ్యారియర్ మ్యూజియం పూర్తి చేశారే తప్ప నేవీ మ్యూజియం పూర్తిగా పక్కన పెట్టేశారు.
- రాష్ట్రంలో ప్లానిటోరియం ఎక్కడా లేదు. అందుకని కైలాసగిరిపై ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఒక అందమైన అద్భుత ప్లానిటోరియం నిర్మాణానికి సీఎం 2019లోనే శంకుస్థాపన చేశారు. దీనికి రూ.34 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు ఊసే లేదు.

పంచగ్రామాలపై నయ వంచన

... 7వ పేజీ తరువాయి

మరమ్మతులు చేయించుకోలేక నివాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా ఈ సమస్యను పరిష్కరించలేకపోవడం టీడీపీ వైఫల్యమంటూ విస్తృత ప్రచారం చేసిన అన్నంరెడ్డి అదీప్‌రాజ్ 2017లో వైసీపీ కన్వీనర్ హోదాలో వేపగుంట కూడలిలో నిరాహార దీక్ష కూడా చేశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇట్టే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇదంతా నిజమని నమ్మి ఓటు వేసి మోసపోయామని పంచగ్రామాల వాసులు నిట్టూరుస్తున్నారు.

అసలు వివాదమిదీ...

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 1950-60 మధ్య కాలంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో సర్వే సెటిల్‌మెంట్లు జరిగాయి. కానీ వివాదాస్పద పంచగ్రామాల పరిధిలో జరగకపోవడమే సమస్యకు కారణమని వృద్ధులు చెబుతున్నారు. ఈ ఐదు గ్రామాలు తమ పరిధిలోనివేనని సింహాచలం దేవస్థానం వాదిస్తోంది. దేవస్థానానికి సుమారు 9,120 ఎకరాల భూములుండగా, అందులో 1,750 ఎకరాలు పంచగ్రామాల వివాదానికి సంబంధించినవి. ఈ సమస్య పరిష్కారానికి గుండ అప్పలసూర్యనారాయణ అధ్యక్షతన, ద్రోణంరాజు, ఇతర నేతలు సభ్యులుగా అప్పటి ప్రభుత్వం అసెంబ్లీ హౌస్ కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు 1996లో పెందుర్తి, చినగదిలి తహసీల్దార్లు సింహాచలం దేవస్థానం పేరిట రైత్వారీ పట్టాను జారీచేశారు. దీంతో దేవస్థానానికి ఈ భూములపై పూర్తి హక్కులు లభించాయి. ఆ తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2000 సంవత్సరంలో నాటి టీడీపీ ప్రభుత్వం 578 జీవోను జారీచేసి భూముల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. దీని ప్రకారం 60 గజాలలోపు స్థలాలను ఉచితంగా, ఇతర నివాసాలకు 30:70 నిష్పత్తిలో, వాణిజ్య అవసరాలకు 100 శాతం 1998 ప్రభుత్వ ధరల మేరకు క్రమబద్ధీకరణకు వీలు కల్పించింది. దీంతో సుమారు 2,485 మంది తమ స్థలాలను క్రమబద్ధీకరించుకున్నారు. మొత్తమ్మీద సుమారు 128 ఎకరాల భూముల విస్తీర్ణానికి ఎల్ఆర్‌సీలు జారీఅయ్యాయి. దేవస్థానానికి సుమారు రూ.3.45 కోట్లు ఆదాయం లభించింది. కాగా 578 కంటే ఉత్తమమైన జీవో ఇస్తామని వైఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే సమయంలో దేవదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలంటూ కొందరు పీఠాధిపతులు హైకోర్టును ఆశ్రయించడంతో భూముల క్రమబద్ధీకరణపై న్యాయస్థానం స్టే విధించింది. కాగా 2019 ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం 229 నంబరుతో భూముల క్రమబద్ధీకరణకు మరో జీవోను జారీచేయగా, అందులో లోపాలున్నాయంటూ వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ జీఓ నిలిచిపోయింది. ఇదిలావుండగా అధికారంలోకి వచ్చిన వెంటనే పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని పాదయాత్ర సమయంలో జగన్మోహన్‌రెడ్డి, గత ఎన్నికల ముందు పెందుర్తి వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ హామీ ఇచ్చారు.

కమిటీలతోనే వైసీపీ కాలయాపన

గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు సమస్యకు పరిష్కారం లభిస్తుందని పంచగ్రామాల వాసులు ఎదురుచూశారు. అయితే వైసీపీ ప్రభుత్వ దేవదాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కమిటీ వేసింది. ఇందులో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సభ్యుడు. కమిటీ పేరుతో కాలయాపన మినహా పరిష్కారం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకుపడలేదు. మూడేళ్ల క్రితం పైడివాడ అగ్రహారంలో జరిగిన ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పంచగ్రామాల భూ సమస్య న్యాయస్థానం పరిధిలో ఉండడంతో పరిష్కారం ఆలస్యమవుతోందని, ఈ కేసులను ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇదిలావుండగా ఆ గ్రామాల్లోని నివాసితులు ఇళ్ల మరమ్మతులు చేపట్టుకునేందుకు వీలు కల్పిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఈ ఆదేశాలు లోపభూయిష్టంగా ఉండడంతో ఇళ్ల మరమ్మతులకు స్పందన లభించలేదు. ఇక సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పంచగ్రామాల భూ సమస్య పరిష్కరిస్తామంటూ మరోమారు వైసీపీ నేతలు ఓట్లు దండుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

రైతుల హక్కులను గుర్తించాలి

- టీవీ కృష్ణంరాజు, సమైక్య ప్రజా రైతు సంక్షేమ కార్యదర్శి

1903 సర్వే సెటిల్‌మెంట్ రికార్డు (గిల్‌మేన్) మేరకు రైతులకు సంక్రమించిన హక్కులను గుర్తించి, పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించాలి. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతలు ఇస్తున్న హామీలు నీటిమూటలయ్యాయి. కల్లిబొల్లి కబుర్లతోనే కాలక్షేపం చేశారు. ఐదేళ్ల కాలంలో మూడు జీవోలు తెచ్చినా పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు కనిపించలేదు. మళ్లీ ఎన్నికలు రావడంతో పరిష్కారం పేరిట పాతపాట అందుకుంటున్నారు.

మరో 16 నామినేషన్లు

... 7వ పేజీ తరువాయి

సమర్పించారు. గాజువాక నియోజకవర్గానికి ప్రజాశాంతి పార్టీ అభ్యర్థిగా కిలారి ఆనంద్ ఒక సెట్, సీపీఐ (ఎం) నుంచి మరడాన జగ్గు నాయుడు రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. పెందుర్తి నియోజకవర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భగత్ పిరిడి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు.

వైసీపీ సేవలో ఆర్టీసీ

... 7వ పేజీ తరువాయి

బస్సుల కోసం ఎదురుచూసిన వారంతా తీవ్ర అసహనానికి గురయ్యారు. వృద్ధులు, చంటిపిల్లలతో విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, అనకాపల్లి, నర్సీపట్నం, వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన వారి వెతలు వర్ణనాతీతం. సిద్ధం సభకు తరలించిన బస్సుల్లో 80 శాతం నగరంతోపాటు కొత్తవలస, భీమిలి, గాజువాక వంటి శివారు ప్రాంతాలకు తిరిగేవి కావడంతో బస్‌పాస్‌లతో రాకపోకలు సాగించాల్సిన విద్యార్థులతో పాటు కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, ఉద్యోగులు సుమారు రెండు, మూడు గంటలపాటు బస్సుల కోసం వేచిఉండాల్సి వచ్చింది. గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండలేక కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించారు. ఆటోలకు ఒకేసారి డిమాండ్ పెరగడంతో ఆటోవాలాలు ఇదే అదనుగా అదనపు చార్జీలను డిమాండ్ చేశారు. తప్పనిసరి పరిస్థితి కావడంతో ఆటోవాలాలు అడిగినంత ఇచ్చి గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆర్టీసీ అధికారులు మాత్రం వైసీపీ సభకు 350 బస్సులే కేటాయించామని బుకాయిస్తున్నారు.

జనసేన పార్టీకి 'మూగి' రాజీనామా

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 20: జనసేన పార్టీలో కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలేదని, అందుకే తాను ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మత్స్యకార విభాగం నాయకుడు మూగి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విషయం ప్రకటించారు.

భీమిలిలో నామినేషన్లు నిల్

భీమునిపట్నం, ఏప్రిల్ 20 : భీమిలి నియోజకవర్గంలో శనివారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నామినేషన్ల పర్వం ప్రారంభమైన తొలిరోజు ఇద్దరు అభ్యర్థులు రెండు సెట్లు చొప్పున నాలుగు నామినేషన్లు దాఖలు చేయగా శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు రెండు నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. శనివారం నామినేషన్లు వేయలేదని, సోమవారం నుంచి ఈనెల 25 వరకూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.

22న గోపాలరావు నామినేషన్

భీమిలి అసెంబ్లీ స్థానానికి బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి భాగం గోపాలరావు ఈనెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి యువత, న్యాయవాదులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్డాల వెంకట వర్మరాజు (హాసిని వర్మ) కూడా 22న నామినేషన్ వేయనున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

నేడు చిత్రలేఖనం పోటీలు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 20 : మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్టు గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం తెలిపారు. శనివారం ఆయన ఎంవీపీ కాలనీలోని ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో ఒకటి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. డ్రాయింగ్ షీట్ సమకూరుస్తామని, మిగిలిన సామగ్రి తెచ్చుకోవాలని చెప్పారు.

నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తు

ఆనందపురం, ఏప్రిల్ 20 : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఢిల్లీకి చెందిన ఐఐటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్‌పాల్ దాహియా సూచించారు. శనివారం ఆయన శొంఠ్యాం సమీపంలో ఉన్న ఎన్‌ఎస్‌ఆర్ ఐటీ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. మారుతున్న టెక్నాలజీపై అవగాహన పెంచుకుంటూ కొత్త సాంకేతికతకు రూపకర్తలుగా మారాలని చెప్పారు. అనంతరం పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జీజే సుమ, టిలిచో ల్యాబ్స్ సీఈఓ కిరణ్, కళాశాల ఛైర్మన్ ఎస్. సత్యన్నారాయణరాజు, ఛైర్మన్ ప్రసాదరాజు, కార్యదర్శి కనకరాజు, ప్రిన్సిపాల్ జె. రాజా మురుగుదాస్ పాల్గొన్నారు.

రెండో వార్డులో వైసీపీ ప్రచారం

తగరపువలస, ఏప్రిల్ 20 : భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతుగా ఆ పార్టీ మహిళా నాయకులు రెండో వార్డులోని పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి, ముత్తంశెట్టికి ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు నాయకురాలు ఎస్. సరళా రాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

చలివేంద్రం ప్రారంభం

సిరిపురం, ఏప్రిల్ 20 : శ్రీసంపత్ వినాయగర్ ఆలయం ఆధ్వర్యంలో శనివారం నుంచి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి మోహన్‌స్వామి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు టీఆర్ చోళన్, ఆలయ సిబ్బంది జి. గోవిందరెడ్డి, డీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ : ప్రణవ్

వెంకోజీపాలెం, ఏప్రిల్ 20 : ముఖ్యమంత్రి జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి అని టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ ప్రణవ్‌గోపాల్ విమర్శించారు.శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ విశాఖ పర్యటనను ఉత్తరాంధ్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, రూ. 500 కోట్ల ప్రజా ధనంతో రుషికొండలో ప్యాలెస్, విశాఖ రాజధాని పేరుతో రూ.40 వేల కోట్ల భూముల్ని కబ్జా చేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేశారని చెప్పారు. వైసీపీ పాలన పట్ల విసుగుచెంది ఉన్న ప్రజలు చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఎన్నికల్లో కూటమి గెలుపు ఖాయమని తెలిపారు.

సినిమా గైడ్

- **పారిజాత పర్వం :** సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **టెనెంట్ :** శారద, విశేష్ (గోపాలపట్నం), తాతా (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** మెలోడి, గోకుల్, శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి),
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కిన్నెర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **మార్కెట్ మహాలక్ష్మి :** శ్రీలీలామహల్, సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 22, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 28, బీరకాయలు 42, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 22, క్యారెట్ 36, దొండకాయలు 30, బంగాళా దుంపలు 25, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 38, అల్లం (పాతది) 150, బరబటి 32, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 32, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 110, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 60, ఆగాకర 72, పొటల్స్ 70, కీరదోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	411
విజయనగరం	415
శ్రీకాకుళం	415

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	110
ఫారం ధర	--	130
విత్ స్కిన్	--	230
స్కిన్‌లెస్	--	240

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

నిరంతర ప్రజా సేవకుడు చంద్రబాబు

» జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు



జడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావుకు కేక్ తినిపిస్తున్న గంటా

భీమునిపట్నం, ఏప్రిల్ 20 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర ప్రజా సేవకుడు అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.శనివారం బీచ్‌రోడ్‌లో వున్న గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలు 3వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు మారోజు సత్యవర ప్రసాదరావు కేక్ కట్ చేసి, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా శ్రామికుడు చంద్రబాబు అన్నారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, మహిళలకు, యువతకు స్వయం అభివృద్ధి, విదేశీ విద్యకు ప్రాధాన్యం చంద్రబాబు మార్క్ విజనరీ అని కొనియాడారు.

సాగర్‌నగర్ : అల్లూరి సీతారామరాజు కూడలిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పలూరి చిన్నగోపి, జనసేన వార్డు అధ్యక్షుడు శేఖరి శ్రీనుబాబు, బి.దొరబాబు, సారిపల్లి శ్రీనివాసరావు, అక్కరబోయిన రాంబాబు, ఎస్. మంగాదేవి, పరమేశ్వరరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, బీజేపీ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు సుబ్బరాజు, ఎల్లాజీ, కృష్ణ, లక్ష్మణరావు, బొడ్డు శ్రీను, వీర్రాజు పాల్గొన్నారు.

పెవాల్తేరు : పెదవాల్తేరులోని హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి, స్వీట్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మానసిక దివ్యాంగుల పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

గంటా ఆధ్వర్యంలో ..

పద్మనాభం : మండలంలోని టీడీపీ నాయకులు భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె. రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు, జిల్లా కార్యదర్శి నందీశ్వరరావు, నాయకులు గంగరాజు, శ్రీరామ్మూర్తి, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

ఆరిలోవ : జీవీఎంసీ 12 వార్డులోనూ చంద్రబాబునాయుడు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షుడు గాడి సత్యం, సీనియర్ నాయకులు ఒమ్మి పోలారావు, దువ్వి తాతారావు పాల్గొన్నారు. అలాగే 10, 11, 13 వార్డుల్లోనూ చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

మధురవాడ : చంద్రబాబు జన్మదిన వేడుకలు మిథిలాపురి వుడా కాలనీలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, వార్డు అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కానూరి అచ్యుతరావు, నాగోతి సూర్యప్రకాశరావు, కలివేల్పు సూరిబాబు (బుజ్జి) నొడగల భవానీ, పోతిన నాయుడు జనసేన వార్డు అధ్యక్షుడు నరసింహనాయుడు, పాల్గొన్నారు.

తగరపువలస : తగరపువలసలోనూ తెలుగు యువత ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి, అందరికీ పంచారు.

సింహాచలం : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నిస్వార్థ సేవకుడు చంద్రబాబు అని 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం అన్నారు. చంద్రబాబు జన్మదినోత్సవం పురస్కరించుకుని వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, రాజనాల సత్యారావు, లండ శ్రీను, మేకా కాసు గోపాల్, గుసిడి శంకరరావు, బంటుబిల్లి రామకృష్ణ, సిరిపురపు సురేష్ పాల్గొన్నారు.

కొమ్మాది : భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వగలిగే విజనరీ నాయకుడు చంద్రబాబు అని రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా 5వ వార్డులోని పార్టీ కార్యాలయంలో ఆయన కేక్ కట్ చేశారు.



ప్రదర్శనలో ఉంచిన అగ్నిమాపక పరికరాలు

అగ్నిమాపక పరికరాలు ప్రదర్శన

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 20 : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం తాళ్లవలస అగ్నిమాపక కేంద్రంలో సిబ్బంది ప్రమాదాలు జరిగినప్పుడు వినియోగించే పరికరాలను ప్రదర్శించారు. దీన్ని డివిస్ సేఫ్టీ అధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది మంటలను ఆర్పే యంత్రంతో పాటు వివిధ రకాల పరికరాలను కూడా తీసుకువెళుతుంటారు.ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసరాజు పరికరాల వినియోగం గురించి వివరించారు. కేవలం అగ్ని ప్రమాదాలే కాకుండా నీటిలో ఇరుక్కుపోయిన వారిని,నూతుల్లో పడిపోయిన వారిని, ఇతర ప్రమాదాలకు గురైన వారిని ఎలా రక్షిస్తారో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిస్ అధికారి డి. సురేష్‌కుమార్, ఎ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో నూతన ఓపీడీ ప్రారంభం

ఆరిలోవ, ఏప్రిల్ 20 : రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలందించేందుకు వీలుగా హనుమంతువాక వద్ద ఉన్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో నూతన ఓపీడీ విభాగాన్ని శనివారం ప్రారంభించారు. లార్స్ ల్యాబ్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా తెలిపారు. రెటినా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విభాగంలో 12 గదులు, వంద మంది వేచి ఉండేందుకు వీలుగా సువిశాల హాలును నిర్మించారు. కార్యక్రమంలో ఈడీ రవికుమార్, హెచ్‌ఆర్ హెడ్ నర్సింహరావు, వరలక్ష్మి జీఎంఆర్ క్యాంపస్ హెడ్ డాక్టర్ వీరేంద్ర సచ్‌దేవ్, రెటీనా విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతంగె పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు



కుంకుమ పూజలో పాలొన్న మహిళలు

ఆరిలోవ, ఏప్రిల్ 20 : సంజయ్ గాంధీ కాలనీలో కొలువైన చిన పోలమాంబ అమ్మవారి పంచమరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం ప్రధాన అర్చకుడు ప్రతాపతేజ శర్మ నేతృత్వంలో ముందుగా అమ్మవారికి పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం 200 మంది మహిళలతో కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజు, అధ్యక్షుడు ఒమ్మి రాజు, కార్యదర్శి తాతారావు, చీపురపల్లి ఈశ్వరరావు, హరనాథ్, పాల్గొన్నారు.



బాండేవుపురంలో పూడికతో ఉన్న కాలువ

గ్రామాల్లో వ్యాధుల భయం

» పూడికలతో నిండిపోయిన కాలువలు
» దోమల వ్యాప్తితో రోగాలు

పద్మనాభం (రూరల్),ఏప్రిల్ 20 : మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య లోపించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పంచాయతీ, సచివాలయ అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడంతో పారిశుధ్యాన్ని పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. దీంతో కాలువలు పూడికలతో నిండిపోయి మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తోంది. వీధులు చెత్తతో కనిపిస్తున్నాయి. దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. బాండేవుపురం, పాండ్రంగి, అనంతవరం, కొవ్వాడ, రెడ్డిపల్లి, ఏనుగులపాలెం, కురపల్లి గ్రామాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పద్మనాభం ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న కాలువలు పూడికలతో నిండిపోవడంతో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. అనంతవరంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రెడ్డిపల్లిలో ఎస్సీ కాలనీ మధ్యలో ఉన్న కాలువలో నెలలు తరబడి పూడికలు తీయకపోవడంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. చిన్నాపురం, కొయ్యపేట, గ్రామాల్లోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు వైసీపీ ఘనత

» భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి



రేవిడి ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



98వ వార్డు ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి

పద్మనాభం, ఏప్రిల్ 20 : గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని రేవిడి, వెంకటాపురం, పాండ్రంగి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో వారు మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా అవ్వా, తాతలకు ఒకటో తేదీ నాటికే పింఛన్లు అందించామన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తారని, దీనివల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. టీడీపీ నాయకులు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, వారి మాయలో పడవద్దని ఓటర్లను కోరారు. ఎన్నో ఏళ్లుగా నెరవేరని పాండ్రంగి వంతెనకు రూ.16 కోట్లు మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. పథకాల వల్ల ఒక్కో కుటుంబానికి రూ.1.50 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా లబ్దిదారుల ఖాతాలలోకి జమ చేసిన విధానం దేశంలోనే ఏపీని అగ్రగామిగా నిలిపిందన్నారు. కాగా ఆయా గ్రామాల్లో కోలాటం, బాణసంచా పేలుళ్ల, మంగళహారతులతో అభ్యర్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి. బాలరాజు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎంపీపీ రాంబాబు, జెడ్పీ వైస్ ఛైర్మన్ గిరిబాబు, డీసీ ఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన, రీజనల్ యూత్ కో ఆర్డినేటరు అవనాపు విక్రమ్, స్థానిక నాయకులు, రమణ, అప్పారావు, సూరప్పడు, మహేష్, అముజూరు అప్పారావు, సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

సింహాచలం : రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన 98వ వార్డు సింహగిరిపై గిరిజన గ్రామంలో, ప్రహ్లాదపురంలోని మోదీ స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాటు తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. మే 13న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాగా ప్రచారంలో ముత్తంశెట్టికి మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు.ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, కర్రి అప్పలస్వామి, ఇన్‌చార్జి ఎర్ర వరంబాబు, లంక సత్తిబాబు, గిరిజన నేత కాశి రాధ, ఎన్. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



పదో వార్డు ఇందిరానగర్‌లో సైకిల్‌పై ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

టీడీపీ పాలనతోనే బీసీలకు రక్షణ

» తూర్పు నియోజకవర్గం అభ్యర్థి వెలగపూడి

ఆరిలోవ, ఏప్రిల్ 20 : తెలుగుదేశం పార్టీ పాలనతోనే బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని ఆ పార్టీ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శనివారం ఆయన పదో వార్డు పాత డెయిరీ ఫారానికి సమీపంలోని రాజీవ్‌నగర్‌లో జరిగిన జయహో బీసీ సభలో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో బీసీలకు తగిన రక్షణ ఉంటుందన్నారు. వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేయడంతో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రక టించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎం.శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. అంతకముందు ఆయన లక్ష్మీ నారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, వార్డు ఇన్‌చార్జి మద్దిల రాజశేఖర్, అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కేతా సత్యన్నారాయణ, కొండమ్మ, 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షుడు గాడి సత్యం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం, గొలగాని పోలరావు, మద్దిల రాజశేఖర్, పోతనరెడ్డి, కాళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు

పేదల సంక్షేమ సారథి జగన్ : ఎంవీవీ



16వ వార్డు సభలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

వెంకోజీపాలెం, ఏప్రిల్ 20 : పేదల కోసం నిరంతరం తపించే సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి 16వ వార్డు ఇసుకతోటలో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. పేదవాడు బాగుపడితేనే అభివృద్ధి అని, ఓటు అన్న ఆయుధంతో మీ భవిష్యత్తును మార్చుకోవాలని చెప్పారు. జగన్ తన సుదీర్ఘ పాదయాత్రలో 3648 కిలోమీటర్లు నడిచి ప్రజల కష్టాలు ఎన్నో చూశారని, వారి కష్టాలను తీర్చి, ఆదుకునేందుకు నవరత్నాలు పథకాల ద్వారా పేదలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి జగన్ అని కొనియాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 30 వేల మం దికి ఇళ్ల పట్టాలిచ్చామని, ప్రతి వార్డులో రెండు వేల మందికి పైగా ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత కేవలం వైసీపీకి మాత్రమే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, వార్డు అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు, పల్లా శ్రీను, బొట్టా శివ, జోగారావు, ప్రదీప్ పాల్గొన్నారు.

18వ వార్డులో ఎంవీవీ పాదయాత్ర



18వ వార్డులో ఎంవీవీ సత్యనారాయణకు బొట్టు పెడుతున్న మహిళ

పెదవాల్తేరు : తూర్పు నియోజకవర్గంలోని 18వ వార్డు వాసవానిపాలెం, మూవ్వపాలెం, ఎంవీపీ సెక్టర్ 10 ప్రాం తాల్లో ఎంవీవీ సత్యనారాయణ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ పేర్ల విజయచంద్ర, రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల భరత నాట్యం

సింహాచలం, ఏప్రిల్ 20 : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరు కల్యాణోత్సవాలను పురస్కరించుకుని సింహగిరిపై కళా వేదికలో శనివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పెందుర్తి ప్రాంతానికి చెందిన దాన్వి కళానికేతన్ సంస్థ నిర్వాహకుడు అరుణ్ నిర్దేశకత్వంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. అదే వేదికపై విశాఖ నగరానికి చెందిన సరస్వతీ నృత్య కళా మందిరానికి చెందిన కళాకారులు చేసిన భరత నాట్యం కూడా ఆహూతులను మంత్ర ముగ్ధులను చేసింది. ప్రదర్శన అనంతరం దేవస్థానం అధికారులు కళాకారులకు స్వామివారి దర్శనం కల్పించి, సముచిత రీతిలో సత్కరించారు.

'పౌష్టికాహారానికి ప్రాధాన్యమివ్వాలి'

సిరిపురం, ఏప్రిల్ 20 : ప్రజలు ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషకాహారానికి అధిక ప్రాధాన్యమివ్వాలని న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ వైద్యుడు పీలా కృష్ణస్వామి సూచించారు. శనివారం సాయంత్రం సిరిపురంలోని ఓ హోటల్‌లో జరిగిన ఆరోగ్యం - ఆహారం అన్న అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సీజన్లు మారుతున్నప్పుడు రోగ నిరోధక శక్తి తగ్గకుండా సంపూర్ణమైన ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. నారింజ, నిమ్మ, ముసాంబి, ద్రాక్షలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుందని చెప్పారు.

నేడు అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠ

సాగర్‌నగర్, ఏప్రిల్ 20 : సాగర్‌నగర్‌లో వెంచేసివున్న మొగధారమ్మ లక్ష్మీ పద్మాలయం అమ్మవారి ఆలయ ఆవరణలో శ్రీలక్ష్మి, శ్రీదుర్గ, శ్రీ సరస్వతిదేవి విగ్రహాలను ఆదివారం ప్రతిష్ఠంచనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరుకానున్నారు. ఉదయం యంత్ర స్థాపన, బింబస్థాపన, శిఖర స్థాపన, అనంతరం విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందన్నారు.

'తూర్పులో వెలగపూడిని గెలిపించాలి'

పెదవాల్తేరు : తూర్పులో ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబును నాలుగోసారి గెలిపించాలని ఆయన సతీమణి సుజన కోరారు. శనివారం ఆమె లాసన్స్‌బే కాలనీలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అక్కడ... నిర్బంధ ఓటింగ్

ప్రపంచంలోని 30 దేశాల్లో అమలు

- ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయాల్సిందే
- వేయకుంటే కొన్నిచోట్ల ఓటరు జాబితా నుంచి పేరు తొలగిస్తారు
- మరికొన్నిచోట్ల జరిమానా
- కొన్ని దేశాలు ప్రభుత్వ పథకాల్లో కోత
- పాస్‌పోర్టు, లైసెన్స్ రద్దు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నిర్బంధ విద్య...ఈ మాట అందరికీ తెలిసిందే. కానీ కొన్ని దేశాల్లో నిర్బంధ ఓటింగ్ విధానం ఉందని మీకు తెలుసా? ఆశ్చర్యపోతున్నారా. ప్రపంచంలోని 30 దేశాల్లో ఓటు తప్పనిసరిగా వేయాలి. లేదంటే జాబితా నుంచి పేరు తొలగిస్తారు, జరిమానా విధిస్తారు. పథకాల్లో కోత విధిస్తారు. ఇటువంటి మాటలు మనకు ఆశ్చర్యం కలిగించినా వాస్తవం. మన దేశంలో 60 శాతం పోలింగ్ జరిగితే అదేదో గొప్పలా చెప్పుకుంటాం. 75 శాతం జరిగితే మిరాకిల్‌గా అంటాం. అటువంటప్పుడు వంద శాతం ఓటింగ్ జరిగే దేశాలున్నాయంటే ఆశ్చర్యమే కదా. ఓటు హక్కు వినియోగాన్ని తప్పనిసరి చేయాలని మన దేశంలోనూ ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. గ్రామీణ జనాభా, నిరక్షరాస్యులున్న భారత్ వంటి దేశాల్లో ఇది సాధ్యం కాకపోవచ్చు. అందుకే ఎన్నికల సంఘం గరిష్ఠ స్థాయిలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహిస్తోంది. కొన్ని దేశాల్లో ఓటింగ్ విధానం పరిశీలిద్దాం.

30కి పైగా దేశాల్లో ఓటు తప్పనిసరి

ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాల్లో ఓటు హక్కు వినియోగం తప్పనిసరి. ఓటు వేయకుంటే కొన్ని దేశాల్లో జరిమానాలు విధిస్తే, మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా భావిస్తారు. ఇంకొన్ని దేశాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం తగ్గిస్తారు. కొన్ని దేశాల్లో ఓటు హక్కు తొలగించే విధానం కూడా అమల్లో ఉంది. ప్రజాస్వామ్య దేశాల్లో ఓటు హక్కు వినియోగం రాజ్యాంగ హక్కు. భారత్‌లాంటి దేశాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యతగా ప్రతి పౌరుడు భావించాలని ప్రచారం చేస్తుంటారు. తప్పనిసరిగా ఓటు వేయాలని చెప్పే దేశాల్లో ఆస్ట్రేలియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, ఆస్ట్రియా, అర్జెంటీనా, బెల్జియం, బొలీవియా, ఈజిప్ట్, ఉక్రెయిన్, గ్రీస్, మెక్సికో, ఇటలీ, స్విట్జర్లాండ్, థాయ్‌లాండ్, టర్కీ వంటి దేశాలు ఉన్నాయి.

అమెరికాలో ఆంక్షలు లేవు



అమెరికాలాంటి అగ్రరాజ్యంలో ఓటు వేసేందుకు ఎటువంటి ఆంక్షలు ఉండవు. అందుకే అక్కడ 60-65 శాతం మేరకు పోలింగ్ జరుగుతూ ఉంటుంది. పోలింగ్ రోజున ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. పోలింగ్ రోజున సెలవు కూడా ఇవ్వరు. ఉద్యోగులు తమకు వీలైన సమయంలో ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుంది.

ఓటుతో గుర్తింపు



బొలీవియాలో ఓటు వేసిన వారికి గుర్తింపు కార్డు జారీచేస్తారు. అది ఉన్నవారికే ప్రభుత్వ సౌకర్యాలు కల్పిస్తారు. విద్యుత్, రేషన్, తాగునీరు వంటి సౌకర్యాలకు ఆధార్ కార్డులా అక్కడవారికి ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరి. ప్రభుత్వ ఉద్యోగులు ఓటు వేయకుంటే వేతనం నిలిపి విచారణ చేపడతారు.

సింగపూర్‌లో పేరు తొలగింపు



సింపూర్‌లో ఓటు వేయకుంటే పేర్లు గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. తగిన ఆధారాలతో ఎందుకు ఓటు వేయలేక పోయారో వివరణ ఇస్తే, ఆ వివరణతో సంతృప్తి చెందితే ఓటు పునరుద్ధరిస్తారు.

ఇటలీలో శతశాతం

ఇటలీ దేశంలో ఓటు వేయడం పౌరుల విధిగా రాజ్యాంగంలో పొందుపరిచారు. గతంలో ఓటు వేయని వారి పేర్లు అక్కడ పోలింగ్ కేంద్రాల వద్ద పెడతారు. పోలీసులు జారీచేసే అన్ని సర్టిఫికెట్లలో ఈ వివరాలు ఉంటాయి. దీంతో అక్కడి ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడంలో ముందువరుసలో ఉంటారు.

అత్యధిక పోలింగ్ జరిగే దేశాలు

ప్రపంచంలో అత్యధికంగా ఆస్ట్రేలియా, ఇటలీ, లక్సెంబర్గ్, చిలీ, బెల్జియం దేశాలు పోలింగ్‌లో ముందుంటాయి. ఆయా దేశాల్లో 90 శాతానికిపైగే ఓటింగ్ జరుగుతుంది. నెదర్లాండ్స్, జర్మనీ, న్యూజిలాండ్, ఐలాండ్, స్వీడన్, ఆస్ట్రియా వంటి దేశాల్లో 80 శాతానికిపైగా పోలింగ్ జరుగుతుంది.

నాలుగుసార్లు ఓటు వేయకుంటే...

బెల్జియంలో ఓటరు జాబితాలో పేరుండి వరుసగా నాలుగుసార్లు ఓటు హక్కు వినియోగించుకోని పక్షంలో ఆ తర్వాత పదేళ్ల పాటు అతనికి ఓటు హక్కు నిషేధిస్తారు. ఓటు హక్కు వినియోగించుకోని వారు జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుంది. మొదటిసారి రెండు వేల యూరోలు, రెండోసారి వేయకుంటే పది వేల యూరోల వరకు జరిమానా విధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, పథకాల్లో ప్రాధాన్యం తగ్గుతుంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం దాని విలువ రూ.3 లక్షలపైనే. అలాగే ఆస్ట్రేలియా దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి. దాన్ని వినియోగించుకోవాలి. లేకుంటే వారం రోజుల తర్వాత విచారణ జరిపి అపరాధ రుసుము ఎంత చెల్లించాలో ప్రకటిస్తారు.

పాస్‌పోర్టు, లైసెన్సు రద్దు


గ్రీస్ దేశంలో ఓటు వేయకుంటే డ్రైవింగ్ లైసెన్సు, పాస్ పోర్టు రద్దు చేస్తారు. ఓటు హక్కు వినియోగించుకోని వారు పాస్ పోర్టుకు దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తారు. ఓటు ఎందుకు వేయలేక పోయారో సహేతుకమైన కారణం చూపాల్సి ఉంటుంది.

అర్జెంటీనా: 18 నుంచి 70 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారంతా తప్పనిసరిగా ఓటు వేయాలి. ఆపై వయసు వారికి ఓటు హక్కు వినియోగం తప్పనిసరి కాదు. ఈ వయసు వారు ఓటు వేయడం లేదన్న విషయాన్ని 48 గంటలకు ముందే సమాచారం ఇవ్వాలి. బ్రెజిల్‌లోనూ ఇదే విధానం అమల్లో ఉంది.

ఫ్రాన్స్: పౌరుల దినోత్సవం సందర్భంగా రక్షణ శాఖ నిర్బంధంగా ప్రజల వివరాలు సేకరిస్తుంది. వాటిని జాతీయ ఆర్థిక గణాంక సంస్థ విశ్లేషిస్తుంది. 18 ఏళ్లు దాటిన వారికి ఓటరుగా గుర్తింపు కార్డు ఇస్తుంది. పెరూ దేశంలోనూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పిస్తారు. ఆస్పత్రుల్లో ఉన్నా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందే. లేకుంటే రూ.5 వేల వరకు జరిమానా విధిస్తారు.

నియోజకవర్గంలో	
మొత్తం ఓటర్లు	3,58,511
పురుషులు	1,75,870
స్త్రీలు	1,82,626
ఇతరులు	15

రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గం



భీమునిపట్నం వ్యూ

- 14 ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీకే జైకొట్టిన జనం
- నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆర్‌ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు
- ప్రస్తుతం రెండోసారి తలపడుతున్న గంటా శ్రీనివాసరావు
- మూడోసారి పోటీలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమిలి... విభిన్న శైలి!

చారిత్రక ప్రాధాన్యమున్న భీమునిపట్నం నియోజకవర్గం విభిన్న శైలిని సంతరించుకుంది. రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గంగా గుర్తింపును సాధించింది. 1952 నుంచి జరిగిన 14 ఎన్నికల్లో ఏకంగా ఆరుసార్లు తెలుగుదేశం పార్టీని ఆదరించింది. ఐదుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇక్కడి నుంచి విజయం సాధించగా తొలి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి సత్తా చాటారు. ప్రజా సోషలిస్టు పార్టీ, వైసీపీ ఒకసారి భీమిలి నుంచి గెలుపొందాయి.

స్వాతంత్ర్యానంతరం 1951 డీ లిమిటేషన్ ఆర్డర్స్ మేరకు భీమునిపట్నం శాసనసభ నియోజకవర్గం ఏర్పడింది. 1952లో మొదటిసారి ఎన్నికలు నిర్వహించే సమయానికి 66,642 ఓటర్లు ఉండేవారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 3,58,511 ఓటర్లున్నారు. 1952లో జరిగిన ఎన్నికల్లో భీమిలి పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. అప్పట్లో విశాఖ, విజయనగరం జిల్లాల సరిహద్దులో విస్తరించిన ఈ నియోజకవర్గం, తర్వాత జరిగిన పునర్విభజనతో విశాఖ జిల్లాకే పరిమితమయింది. భీమిలి అర్బన్, మండలం ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు విశాఖ రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలు చేరాయి. ఇప్పటివరకూ భీమిలిలో 14 సార్లు ఎన్నికలు జరగ్గా, ఒకసారి స్వతంత్ర అభ్యర్థి, ప్రజా సోషలిస్టు పార్టీ ఒకసారి, కాంగ్రెస్ ఐదు సార్లు, తెలుగుదేశం ఆరు సార్లు, ప్రజా రాజ్యం, వైసీపీ ఒకసారి విజయం సాధించాయి.

సత్తా చాటిన కలిగొట్ల

మొట్టమొదట 1952లో జరిగిన ఎన్నికల్లో భీమిలికి చెందిన మునిసిపల్ మాజీ ఛైర్మన్ కలిగొట్ల సూర్యనారాయణనాయుడు స్వతంత్ర అభ్యర్థిగా, ప్రజా సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా బొత్స ఆదినారాయణ, భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పూసపాటి మాధవవర్మ, చిట్టివలసకు చెందిన కార్మిక సంఘం నాయకుడు జేవీకే వల్లభరావు స్వతంత్రులుగా తలపడ్డారు. వీరిలో కలిగొట్లకు అత్యధికంగా 11,194 ఓట్లు, వల్లభరావుకు 10,200 ఓట్లు, బొత్సకు 8,156 ఓట్లు, మాధవ వర్మకు 5,769 ఓట్లు లభించాయి. 994 ఓట్ల మెజారిటీతో కలిగొట్ల గెలుపొందారు. తర్వాత 1956లో అలమండకు చెందిన గొట్టిముక్కల జగన్నాథరాజు (ప్రజా సోషలిస్టు పార్టీ), 1960 ఉపఎన్నిక, 1962, 1967 ఎన్నికల్లో విజయనగరం సంస్థానాధీశులు డా.రాజాసాహెబ్ పూసపాటి విజయ రామ గజపతిరాజు (భారత జాతీయ కాంగ్రెస్), 1972 ఎన్నికల్లో పాండ్రంగికి చెందిన రాజాసాగి సోమ సుందర సూర్య నారాయణ రాజు (ప్రభు) కాంగ్రెస్(ఆర్), 1978 ఎన్నికల్లో మజ్జివలసకు చెందిన దాట్ల జగన్నాథరాజు(కాంగ్రెస్ ఐ) ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో పూసపాటి ఆనందగజపతిరాజు (తెలుగుదేశం), సిట్టింగ్ ఎమ్మెల్యే దాట్ల జగన్నాథరాజు(ఐఎన్‌సి) పోటీ చేశారు. వీరిలో ఆనందగజపతిరాజుకు 55,239 ఓట్లు, జగన్నాథరాజుకు 15,663 ఓట్లు లభించాయి. మొత్తం ఓట్లు 1,00,372 పోలవగా 70,902 ఓట్లు మాత్రమే చెల్లుబాటయ్యాయి. ఆనందగజపతిరాజు 39,576 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

2004లో మారిన పంథా

టీడీపీ కంచుకోటగా గుర్తింపు సాధించిన భీమిలి నియోజకవర్గ ప్రజలు తొలిసారి 2004లో విభిన్నమైన తీర్పును ఇచ్చారు. ఆ ఎన్నికల్లోనూ టీడీపీ అప్పలనరసింహరాజునే అభ్యర్థిగా రంగంలోకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థిగా అడవివరం సర్పంచ్ కర్రి సీతారామును కాంగ్రెస్ పోటీలో నిలిపింది. షైలపల్లి నల్లయ్య (బీఎస్పీ), స్వతంత్ర అభ్యర్థులుగా సిరిపురపు సన్యాసినాయుడు, కర్రి వల్లభనారాయణ, పైడిరాజు కర్రి నిలిచారు. ఈ ఎన్నికల్లో కర్రి సీతారాముకు 57,619 ఓట్లు, అప్పల నరసింహరాజుకు 57,318 ఓట్లు లభించగా, సీతారాము 241 ఓట్ల స్వల్ప ఆధిక్యతతో గెలుపొందారు. 2009లో మెగాస్టార్ చిరంజీవి రాజకీయ అరంగేట్రంతో ఆనందపురం ఎంపీపీ కోరాడ రాజబాబు ప్రజారాజ్యం పార్టీ టికెట్ ఆశించారు. అయితే ముత్తంశెట్టి శ్రీనివాసరావును ఆ పార్టీ రంగంలోకి దింపింది. ప్రజారాజ్యం నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ నుంచి నడింపల్లి ఆంజనేయరాజు, కాంగ్రెస్ నుం చి పీలా ఉమారాణి, స్వతంత్ర అభ్యర్థిగా కోరాడ రాజబాబు బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 2,23,147కాగా, 1,76,771 పోలయ్యాయి. ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 52,130 ఓట్లు, ఆంజనేయరాజుకు 45,820, ఉమారాణికి 41,219, రాజబాబుకు 22,953 ఓట్లు లభించాయి. ముత్తంశెట్టి 6,310 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు, వైసీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాము, కాంగ్రెస్ నుంచి చెన్నా దాసు, సకురు అనిత ఇండిపెండెంట్‌గా రంగంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 2,11,132 కాగా, గంటా శ్రీనివాసరావుకు 1,18,020 ఓట్లు లభించాయి. సీతారాముకు 80,794 ఓట్లు వచ్చాయి. 37,226 ఓట్లు భారీ ఆధిక్యతతో గంటా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ నుంచి విశాఖ మాజీ మేయరు సబ్బం హరి, జనసేన అభ్యర్థిగా పంచకర్ల నాగ సందీప్, బీజేపీ అభ్యర్థిగా మాజీ కార్పొరేటర్ కోరాడ అప్పారావు, కాంగ్రెస్ అభ్యర్థిగా తెడ్డు రామదాసు, జనజాగృతి అభ్యర్థిగా డి.ప్రభాగౌడ్, శివసేన అభ్యర్థిగా గండికోట రాజేష్, పిరమిడ్ పార్టీ తరపున కె.అచ్చింనాయుడు, కూన బాబూరావు, బక్కన్నపాలేనికి చెందిన బంక వెంకట అప్పారావులు స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో నిలిచారు. ఈ ఎన్నికలో 3,05,958 ఓటర్లుండగా, ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు అత్యధికంగా 1,01,629, సబ్బంహరికి 91,917 ఓట్లు లభించాయి. జనసేన అభ్యర్థి సందీప్‌కు 24,248 ఓట్లు లభించాయి. ముత్తంశెట్టి 9,712 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

● భీమునిపట్నం



కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు



పీవీజీ రాజు



రాజా సాగి సోమ సుందర సూర్యనారాయణ రాజు



దాట్ల జగన్నాథరాజు



పూసపాటి ఆనందగజపతిరాజు



కర్రి సీతారామ్



గంటా శ్రీనివాసరావు



ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆర్‌ఎస్‌డీపీ నాలుగు సార్లు విజయభేరి



ఆర్‌ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు

పాండ్రంగి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజా సాగి సోమసుందర సూర్యనారాయణరాజు సోదరుడు రాజాసాగి దేవీ ప్రసన్న అప్పలనరసింహరాజు (తెలుగుదేశం) 1985లో జరిగిన ఎన్నికల్లో రంగంలో దిగారు. ఆకెళ్ల శేషగిరిరావు (ఐఎన్‌సి) అభ్యర్థిగా, మరో ముగ్గురు స్వతంత్రులుగా పోటీ చేశారు. మొత్తం 1,10,828 ఓట్లు పోలవగా, 67,241 ఓట్లు చెల్లుబాటయ్యాయి. తెలుగుదేశం అభ్యర్థి ఆర్‌ఎస్‌డీపీ అప్పలనరసింహరాజుకు 49,552 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఆకెళ్ల శేషగిరిరావుకు 15,406 ఓట్లు లభించాయి. అప్పలనరసింహరాజు 34,146 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. 1989 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్‌ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు (టీడీపీ) బరిలో నిలిచారు. కాంగ్రెస్ నుంచి జామి మండలానికి చెందిన వీరవెంకట సూర్యనారాయణరాజు, విశాఖకు చెందిన ఆళ్వార్‌దాస్ సుంకరి ఇద్దరూ బీఫారాలు తెచ్చుకోవడంతో ఎన్నికల అధికారులు ఇద్దరినీ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అప్పలనరసింహరాజుకు 58,808 ఓట్లు, కాకర్లపూడికి 26,594 ఓట్లు, ఆళ్వార్‌దాస్‌కు 3,718 ఓట్లు లభించాయి. అప్పలనరసింహరాజు 32,214 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1994 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్‌ఎస్‌డీపీ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వేములవలసకు చెందిన కోరాడ శంకరరావు, బీజేపీ నుంచి కంచుబోయిన రామారావు, పి.రుద్రశేఖర్ (బీఎస్పీ), స్వతంత్ర అభ్యర్థులుగా గొల్లకోట విష్ణుమూర్తి, పూసపాటి మాధవవర్మ, కాకర్లపూడి వెంకట నరసింహరాజులు పోటీ పడ్డారు. వీరిలో అప్పలనరసింహరాజుకు అత్యధికంగా 64,726 ఓట్లు, శంకరరావుకు 27,877 ఓట్లు, రామారావుకు 5,916 ఓట్లు లభించాయి. దీంతో ఆర్‌ఎస్‌డీపీ 36,849 ఓట్ల ఆధిక్యతతో హ్యాట్రిక్ సాధించారు. 1999 ఎన్నికల్లో మళ్లీ ఆర్‌ఎస్‌డీపీ (టీడీపీ), కోరాడ శంకరరావు (కాంగ్రెస్) అభ్యర్థులుగా రంగంలో దిగారు. వీరితో బాటు స్వతంత్ర అభ్యర్థిగా కాకర్లపూడి వెంకట నరసింహరాజు, అన్నా టీడీపీ అభ్యర్థిగా దారబాల వీరభద్రరావు రంగంలో నిలిచారు. అప్పలనరసింహరాజుకు 60,624 ఓట్లు, శంకరరావు 35,796 ఓట్లు లభించాయి. కాకర్లపూడికి 6,632, వీరభద్రరావుకు 1608 ఓట్లు వచ్చాయి. దీంతో అప్పలనరసింహరాజు 24,828 ఓట్లు ఆధిక్యతతో నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ఓటరు మాట

సేవా దృక్పథం అవసరం



సామాజిక సేవాభావం కలిగిన వారిని చట్టసభలకు ఎన్నుకోవాలి. నిజాయితీ, నిబద్ధత, నైతిక విలువలు కలిగిన వారు ప్రజా ప్రతినిధులైతే చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించగలుగుతారు. గుర్తింపు కోసం ఆరాటపడే వారితో ఒరిగేది ఏమీ ఉండదు. అభ్యర్థుల వృత్తి, ప్రవృత్తులను గమనించి ఓటు వేయాలి. ఐదేళ్లకోసారి వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. **- బల్లా నాగభూషణం,** విశ్రాంత జైల్ హెడ్ వార్డర్, అనకాపల్లి

మేలు చేసే నేతను ఎన్నుకుందాం



రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చే దిశగా ఆలోచించే నేతలను ఎన్నుకోవాలి. సంకుచిత భావాలు కలిగిన వారైతే సమాజానికి చేటు. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహకాలు అందించేందుకు చట్టసభలో ప్రస్తావించగలిగే నాయకుని గుర్తించాలి. పోటీలో ఉన్న అభ్యర్థుల్ని దీనిపై ప్రశ్నించాలి. అనుకూలమైన అభ్యర్థిని గెలిపించుకోవాలి. **- శరగడం నరసింగరావు,** విశ్రాంత ఉద్యోగి, చినముషిడివాడ

చట్టాలపై అవగాహన ఉండాలి



చట్టసభలకు పోటీ చేసే వారికి చట్టాలపై కనీస అవగాహన ఉండాలి. చేస్తున్న చట్టాలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడతాయన్న విషయం తెలిసి ఉండాలి. లోపాలు ఎదురైతే సభలో ప్రస్తావించగలిగే వారిని ఎన్నుకోవడం వల్ల సమాజానికి మేలు జరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరు సమర్థులో గుర్తించి ఓటువేయాలి. **- రెడ్డిపల్లి ఆనందరావు,** ప్రైవేటు ఉద్యోగి, గాజువాక

పేటలో ఒకసారి ఓడితే.. అంతే!

మళ్లీ గెలవడం కష్టమే... ఓటర్ల వినూత్న తీర్పు



గంటెల సుమన



చెంగల వెంకట్రావు



కాకర నూకరాజు

పాయకరావుపేట, ఏప్రిల్ 20: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పోటీ చేసినవారు ఒకసారి ఓడిపోతే ఇక అంతే సంగతులు. రెండోమారు మళ్లీ గెలిచిన సందర్భాలు లేవు. గంటెల సుమన, చెంగల వెంకట్రావు, కాకర నూకరాజు పాయకరావుపేట నుంచి పలుమార్లు పోటీ చేశారు. అయితే ముగ్గురూ ఒకసారి ఓడిపోయిన తరువాత ఎన్నిసార్లు పోటీ చేసినా తిరిగి గెలవలేదు. 1983 ఎన్నికల్లో టీడీపీ తరపున తొలిసారిగా గెలుపొందిన గంటెల సుమన ఆ తరువాత నాదెండ్ల భాస్కరరావుకు మద్దతు తెలిపి టీడీపీకి దూరమయ్యారు. అనంతరం 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కాకర నూకరాజు మొదటిసారి పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 1989, 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కాకర నూకరాజుకి ప్రత్యర్థిగా, అదేవిధంగా 1999లో టీడీపీ తరపున తొలిసారిగా పోటీ చేసిన చెంగల వెంకట్రావుకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరపున గంటెల సుమన పోటీ చేసి...ఆ మూడు ఎన్నికల్లోనూ వరుసగా ఓటమి పాలయ్యారు. 1999 ఎన్నికల్లో అన్న తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన కాకర నూకరాజు మూడో స్థానంలో నిలిచారు. అదేవిధంగా 2004లో టీడీపీ తరపున చెంగల వెంకట్రావు రెండోసారి పోటీ చేయగా...కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఎ.విజయరావుతోపాటు ఇండిపెండెంట్‌గా పోటీలో నిలుచున్న గంటెల సుమన ఓటమిపాలయ్యారు. 2009లో టీడీపీ తరపున మూడో సారి బరిలోకి దిగిన చెంగల వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల బాబూరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత 2012 ఉప ఎన్నికలో వైసీపీ తరఫున పోటీ చేసిన గొల్ల బాబూరావు విజయం సాధించగా టీడీపీ టికెట్టుపై పోటీచేసిన చెంగల వెంకట్రావు, కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గంటెల సుమన ఓటమిపాలయ్యారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసిన చెంగల వెంకట్రావు ఓటమి చెందారు. ఇక 2019లో బీజేపీ టికెట్‌పై పోటీ చేసిన కాకర నూకరాజు నోటా కంటే తక్కువ ఓట్లు సాధించి ఓడిపోయారు. ఇలా గంటెల సుమన ఒకసారి ఎన్నికల్లో ఓడిన తరువాత ఐదుసార్లు పోటీచేసినా గెలవలేకపోయారు. అదేవిధంగా చెంగల వెంకట్రావు, కాకర నూకరాజు ఒక సారి ఓటమిపాలైన తరువాత రెండు పర్యాయాలు పోటీ చేసినా గెలవలేదు.

మీకు తెలుసా...?

ఎన్నికల్లో ఎ, బీ ఫారం పేర్లు వింటాం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులు పోటీలో ఉండే అభ్యర్థులకు కేటాయించాలంటే వీటి అవసరం ఉంది. -ఉక్కుటౌన్‌షిప్

ఎ ఫారం అంటే...

గుర్తింపు పొందిన పార్టీ అధ్యక్షుడు ఓ అభ్యర్థిని ఎంపిక చేసి అతనికి ఎ ఫారం అందజేస్తారు. అతనికి మాత్రమే మిగిలిన అభ్యర్థులకు బీ ఫారం అందించే అర్హత ఉంటుంది. ఎ ఫారం అందుకున్న వ్యక్తి తనకు లభించిన ఫారంను ముందుగా ఎన్నికల అధికారికి అందజేస్తారు. అందులో తమ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల వివరాలను పొందుపరుస్తారు. ఈ ఫారం మీద పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం, పార్టీ ముద్ర ఉంటుంది.

బీ ఫారం అంటే...

గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వీరే అంటూ పార్టీ ప్రతినిధి (ఎ ఫారం కలిగి ఉన్న వ్యక్తి) ఇచ్చేది బీ ఫారం. ఎన్నికల నామినేషన్ సమయంలో ఎన్నికల అధికారికి బీ ఫారం అందజేస్తారు. బీ ఫారం ఉంటే ఆ అభ్యర్థిని రాజకీయ పార్టీ తమ అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నట్టు. ఇది ఉంటేనే పార్టీకి సంబంధించిన గుర్తును ఆ అభ్యర్థికి కేటాయిస్తారు. ఎన్నికల్లో ఆ గుర్తుతోనే ప్రచారం చేస్తారు. బీ ఫారం ఇవ్వకపోతే ఎన్నికల సంఘం స్వతంత్ర అభ్యర్థిగా పరిగణిస్తుంది.

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243